నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

'ప్రజాపాలన'ను పరిశీలించిన పోలీసు కమిషనర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా గుండ్లసింగారం, పలివేల్పులను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సందర్శించారు. గురువారం గుండ్ల సింగారం, పలివేల్పుల గ్రామాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పోలీసు కమిషనర్ పర్యవేక్షించారు. దరఖాస్తు చేయడానికి వచ్చిన పలువురు వృద్ధులు, మహిళలతో పోలీసు కమిషనర్ ముచ్చటించారు. స్థానికంగా ఏర్పాట్లపై వాకబు చేశారు.

ప్రతి దరఖాస్తును తీసుకోవాలి : జెడ్పీ సీఈవో రాంరెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో లబ్ధిదారుల నుంచి అభయహస్తం గ్యారంటీల ధరఖాస్తులను తప్పకుండా తీసుకోవాలని జడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నారాయణపురం, రావూర్, శ్రీనగర్, మల్యాతండాలో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చే సుకోవాలన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాగా దరఖాస్తులు తీసుకునే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆఫీసర్లకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, డీసీవో సంజీవరెడ్డి, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీవో శ్రీనివాస్, ఏవో ప్రశాంత్, ఏపీవో సుశీల్ కుమార్, సర్పంచ్ రామ్మోహన్,పంచాయతీ కార్యదర్శి సజన తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'లో సందేహాలు...

- కిక్కిరిసిన ఆధార్ నమోదు కేంద్రాలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా 'అభయహస్తం' దర ఖాస్తులపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గురువారం హన్మకొండలో పలు డివిజన్‌లలో 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరు గ్యారెంటీ పథకాలలో ముఖ్యంగా 'మహాలక్ష్మీ', 'గ్యాస్' పథకాలకు ప్రజలు ఎక్కువ శ్రద్ధకనపరుస్తున్నారు. ఈ దరఖాస్తు ఫారాలను పూరించి ఆధార్ కార్డులను తప్పకుండా జత చేయాల్సి వున్నందునా ఆధార్ కార్డుల్లో తప్పులు, చేర్పులు, మార్పులు చేయించుకోవడానికి నగరవాసులు ఆధార్ కేంద్రాలకు తరలిపోవడంతో ఆ కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. ఇదిలావుంటే 49వ డివిజన్‌లో 'ప్రజాపాలన' కేంద్రాన్ని ఏర్పాటు చేయకుండా, ఈ డివిజన్‌కు సంబంధించిన కేంద్రాన్ని 59వ డివిజన్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేయడంపై కార్పొరేటర్ మానస రాంప్రసాద్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై అభ్యంతరం వ్యక్తం చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. పిల్లల చదువుల కోసం సొంత గ్రామాలను వదిలి వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాల్లో అద్దెకు వుంటున్న వారి పరిస్థితి భిన్నంగా వుంది. ఆధార్ కార్డులు సొంత గ్రామాల్లో వున్నాయి. రేషన్ నగరంలోనే తీసుకుంటున్నారు. అభయహస్తం దరఖాస్తులలో ఆధార్‌కార్డులు ఎక్కడుంటే అక్కడే తీసుకోమని చెబుతుండడంతో నగరవాసుల్లో అయోమయం నెలకొంది. ఇలా అనేక సందేహాలు నగరవాసుల్లో వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో అభయహస్తం దరఖాస్తు ఫారాలకు సంబంధించి ప్రజల వాసుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వివిధ గ్రామాల నుండి కుటుంబ పోషణ కోసం వరంగల్ నగరానికి తరలి వచ్చిన వారికి ఈ ధరఖాస్తులకు సంబంధించి అనేక సందేహాలున్నాయి. వీరికి ఆధార్‌కార్డులు సొంత గ్రామాల్లోనే వున్నాయి. రేషన్‌కార్డు ఎక్కడున్నా ప్రస్తుతం నివాసం వుండే ప్రాంతాల్లో రేషన్ తీసుకునే సౌలభ్యం వుంది. అలా గ్రామాల నుండి వచ్చిన వారు నగరంలోనే రేషన్ తీసుకుంటున్నారు.

అభయహస్తం దరఖాస్తులు తీసుకోవడానికి వెళ్లిన వారికి సంబంధిత బాధ్యులు ఎక్కడ ఆధార్‌కార్డు వుంటే అక్కడే దరఖాస్తు చేసుకోవాలని చెబుతుండడంతో నగరవాసుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

దరఖాస్తు ఫారాలకు యమ గిరాకి

అభయహస్తం దరఖాస్తు ఫారాలకు యమ గిరాకి వుందంటే జిరాక్స్ సెంటర్లు, మీ సేవా కేంద్రాల్లో రూ.50 నుండి రూ.100లకు విక్రయిస్తున్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో, నగరంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తీసుకున్న దరఖాస్తులే చెల్లుబాటవుతాయా ? జిరాక్స్ సెంటర్లలో తీసుకున్న దరఖాస్తులు చెల్లుబాటుకావా ? అన్న సందేహాలు సైతం వున్నాయి. ఈ విషయంలో వరంగల్ మున్సి పల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా స్పష్టత నిచ్చారు. జిరాక్స్ సెంటర్‌లో విక్రయించే దరఖాస్తులను సైతం స్వీకరిస్తామ న్నారు. ప్రతి 4 నెలలకోమారు 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవు తుందని చెప్పారు.

సొంత ఊళ్లోనే దరఖాస్తు చేయాల్నా..?

వరంగల్, హన్మకొండ, కాజీపేట ప్రాంతాల్లో చాలా మంది పల్లెల నుండి వచ్చి స్థిరపడ్డారు. కుటుంబ పోషణ, ఉద్యోగాలు, పిల్లల చదువుల కోసం గ్రామాల నుండి వచ్చి చాలా ఏళ్లుగా నగరంలోనే వుంటున్నారు. వీరంతా అభయ హస్తం దరఖాస్తులను ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి ? అనేది ప్రశ్నార్థకంగా మారింది. పల్లెల నుండి వచ్చి నగరాల్లో అద్దెకు వుంటున్న వారికి గృహజ్యోతి పథకం కింద లబ్ది పొందాలంటే ఎలా సాధ్యం ? అని అద్దె ఇండ్లలో వుంటున్న వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

49 డివిజన్ సమావేశాన్ని 59లో నిర్వహణా ? : మానస రాంప్రసాద్, 49వ డివిజన్ కార్పొరేటర్

హన్మకొండలో 49వ డివిజన్‌లో 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహించడానికి రెవెన్యూ కాలనీలోని రామాలయం, ప్రకాశ్‌రెడ్డిపేట చర్చి తదితర ప్రాంతాలను ప్రతిపాదించినా, మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. మా డివిజన్‌కు సంబంధం లేని 59వ డివిజన్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేశారు. దీంతో 49వ డివిజన్ ప్రజలకు ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలియని దుస్థితి నెలకొంది.

అయోమయంగా వుంది.. : బాలూనాయక్, ఆటో డ్రైవర్

అభయహస్తం దరఖాస్తు సొంతూరిలో చేసుకోవాలా ? ఇక్కడే అద్దెకుంటున్న కాబట్టి ఇక్కడే దరఖాస్తు చేసుకోవాలో అయోమయంగా వుంది.. దరఖాస్తులో పేర్కొన్న పథకాల కింద లబ్ది పొందాలంటే సొంతూరిలోనే దరఖాస్తు చేసుకుంటే మంచిదని చెబుతున్నారు.

మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ నైజం

- పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజా పాలన షురూ
- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు పంపిణీ
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి



ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నైజమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీల అభయ హస్తం కార్యక్రమాన్ని గురువారం మండలంలోని జయరాంతండా గ్రామపంచాయతీలో సర్పంచ్ పద్మరవి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రోజులు కూడా గడవకముందే ఇచ్చిన హామీలను అమలు చేయడం చరిత్రాత్మకం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఇప్పటినుండి ప్రజాపాలన షురూ అయిందని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ఫలాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతీఒక్క అర్హునికి అభయ హస్తం పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు.

ప్రజాసేవ చేయడానికి వచ్చా.. ఇక్కడ నుండి ఎక్కడికి వెళ్ళలేదు లేదని స్పష్టం చేశారు. చెప్పే వాళ్ళు ఎన్ని అయినా చెప్పని మనం ప్రజల కోసం ఏమి చేయాలనుకున్నామో చేసి చూపిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఎంపీటీసీ గోవింద్ నాయక్, ఎంపిఓ తుల రాంమ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలా ప్రజాపాలన దరఖాస్తుల వెల్లువ

- మొదటి రోజు జీడబ్ల్యూఎంసీలో 18516 దరఖాస్తులు

నవతెలంగాణ-వరంగల్



ఆరు గ్యారంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా భారీ స్పందన లభించింది. గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వార్డుసభలకు జనం జాతరలా తరలివచ్చారు. 100 దరఖాస్తులు తీసుకునేందుకు వీలుగా ఒక్కొక్క కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. మొదటి రోజు గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా 18516 అభయ హస్తం 6 గ్యారంటీలకు సంబం ధించిన దరఖాస్తులు,1393 ఇతరదరఖాస్తు స్వీకరించారు. 66 డివిజన్లో దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా జరగడానికి ఆరుగురు నోడల్ ఆఫీసర్లను నియమించి కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పర్యవేక్షించారు. గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా క్షేత్రస్థాయిలో చార్‌బౌలి వాటర్ ట్యాంక్, మున్సిపల్ ఇండోర్‌స్టేడియం తదితర ప్రజా పాలన సభలకు క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించి దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించి సమర్థంగా నిర్వ హించుటకు పలు సూచనలు చేశారు.

మార్కెట్ కార్యదర్శిగా సంగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శిగా కె.సంగయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బివి రాహుల్‌ను సూర్యపేటకు బదిలీ చేశారు. మూడేళ్ల క్రితం వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సంఘయ్యను ఓడి (ఆధర్‌డ్యూటీ) క్రింద సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు బదిలీ చేసిఆయన స్థానంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బివి.రాహుల్‌ను ఓడి కింద వరంగల్ కార్యదర్శిగా బదిలీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఓడీలను రద్దు చేసిన నేపథ్యంలో ఈబదిలీలు జరిగాయి.

వైద్యశిబిరాలను సందర్శించిన డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మట్టెవాడ

జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం, ఎల్బీనగర్ అంబేద్కర్ భవన్, సైడిపల్లిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలను సమర్ధవంతంగా అందిస్తూ ప్రజాపాలన వివిధ శాఖల సమన్వయంతో పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ, డిఎంఓలు, ప్రోగ్రాం ఆఫీసర్లు వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా జంతు వధశాలల వేలం

- జీడబ్ల్యుఎంసీ అదనపు కమిషనర్ రషీద్

నవతెలంగాణ-వరంగల్



నిష్పక్షపాతంగా జంతువధశాలల వేలం నిర్వహిం చినట్లు బల్దియా అదనపు కమిషనర్ రషీద్ తెలిపారు. నగర పరిధిలోని మూడు జంతువధ శాలల నిర్వహణకోసం బల్దియా ప్రధాన కార్యాలయంలోని ముఖ్య ఆరోగ్యాధికారి ఛాంబర్ లో గురువారం నిర్వహించిన బహిరంగవేలంలో అదనపు కమీషనర్ హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జంతు వధశాల కోసం నిర్వహించిన వేలంలో ఐదుగురు పాల్గొనగా రూ.7,37,500లకు వాడిక నాగరాజు దక్కించుకోవడం జరిగిందని, హన్మకొండ జంతు వధశాల వేలంపాటను రూ.6,22,400 లకు ఎండీ.ఫకీర్ పాషా, కాజీపేట జంతు వధశాల వేలంలో రూ.2,11, 100లకు ఎండీ.సర్వర్ దక్కించుకున్నారు. ఈ వేలం గడువు 1 జనవరి 2024 నుండి 31 డిసెంబర్ 2024 వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వెటర్నరీ అధికారి డాక్టర్ గోపాల్‌రావు, సూపరింటెండెంట్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'ను సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్

- దరఖాస్తుల సమర్పణలపై ఎలాంటి అపోహలు నమ్మవద్దన్న కమీషనర్
- బ్లాక్, వైట్ జిరాక్స్ ఫారంను కూడా స్వీకరిస్తామన్న కమీషనర్
- కుటుంబం నుండి ఐదు గ్యారెంటీ పథకాలకు ఒకే దరఖాస్తు



నవతెలంగాణ-వరంగల్

'ప్రజాపాలన' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ప్రజలను కోరారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని నగర పరిధి 11 వ డివిజన్‌లోని కార్పొరేషన్ ఇండోర్‌స్టేడియంలో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ, ప్రక్రియను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ ప్రజాపాలన కార్యక్రమం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు కొనసాగు తుందని ఇందుకోసం బల్దియావ్యాప్తంగా 66 డివిజన్ లలోని సూచించిన వివిధ ప్రాంతాల్లో కౌంటర్ లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగు తుందని, ఒక కుటుంబానికి సంబంధించి కామన్ దరఖాస్తు అందజేయాల్సి ఉంటుందని, దరఖాస్తు అందజేసే క్రమం లో యజమాని ఆధార్ కార్డ్,రేషన్‌కార్డ్ నకలు పత్రాలు జత చేయాలని, రేషన్ కార్డ్ లేని వారు ఆధార్ జిరాక్స్ పత్రంద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ప్రభుత్వం అందజేసిన దరఖాస్తు ద్వారా కాకుండా జిరాక్స్ తీసుకున్న దరఖాస్తుతో కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని, దరఖాస్తు స్వీకరణ కేంద్రాల్లో మహిళలు, పిడబ్ల్యుడి వృద్దులకు ప్రత్యేక కౌంటర్‌లతో పాటు సాధారణ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్‌లలో ఏ కేంద్రం లోనైనా దరఖాస్తులను అందజేయవచ్చునని, ప్రతి 4నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని, దరఖాస్తుల సమర్పణపై ఎలాంటి ఆందోళనలు అక్కరలేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గడప గడప కు వెళ్లి దరఖాస్తు ఫారంల, అందజేత, స్వీకరణ ప్రక్రియ ఉండదని,ఆయా డివిజన్లలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రసీదు పొందాలన్నారు.

డివిజన్‌లలో ఏర్పాటు చేసిన నిర్దేశిత అన్నీ కేంద్రాల్లో జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, బ్లాక్ అండ్ వైట్ లో తీసిన జిరా క్స్ ఫారంద్వారా కుడా దరఖాస్తు చేసుకోవచ్చు నని, వదంతులు నమ్మి ప్రజలు ఆందోళన చెందవ ద్దని, అందజేసే ప్రతి దరఖాస్తు ను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుదారుల నుండి జిరాక్స్ కేంద్రాల యాజమాన్యాలు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసు కో వడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్, బల్దియా డీఈ రవికుమార్, ఏఈ రాగి శ్రీకాంత్, సీఓ రజిత సిబ్బంది సూర్య నారా యణ, సునీత,కోటి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల కుప్పగామార్చిన కేసీఆర్ కుటుంబం

- నియోజకవర్గ సమస్యల పరిష్కారమే నా వ్యాపారం
- ప్రజా పాలన ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర మిగులు బడ్జెట్‌ను కెసిఆర్ కుటుంబం తొమ్మిదేళ్ల పాలించి రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. శాయంపేట జీపీలో గురువారం సర్పంచ్ కందగట్ల రవి అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభ నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం రోజునే రెండు గ్యారెంటీ పథకాలపై సంతకాలు పెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజాపాలన గ్రామసభల ద్వారా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు గ్యారెంటీ పథకాలను అందజేస్తామని అన్నారు. శాయంపేటకు 108 అంబులెన్స్ అతి త్వరలో సమకూర్చుతానని హామీ ఇచ్చారు. భూములరికార్డుల ప్రక్షాళనకు ధరణి పోర్టల్ రద్దుచేసి భూమాత పోర్టల్ అతి త్వరలో ప్రవేశపెట్టి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ప్రతినెల మొదటి బుధవారం క్యాంపు కార్యాలయంలో బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం స్థానిక ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని, ఎంపీఓ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

- విద్యార్థులకు విద్యార్థులపై వివక్షతను రూపు మాపాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి



నవతెలంగాణ-వరంగల్


మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్. మూర్తి పేర్కొన్నారు. వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన 'మహిళా సాధికారత-అవరోధాల నుంచి అవకాశాలవైపు' అనే అంశం పైన సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఓయూ రీసర్చ్ స్కాలర్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మమత హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థినులు సమాజంపట్ల సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలన్నారు. విద్యార్థులపై జరుగుతున్నలైంగిక దాడులను అరికట్టాలన్నారు. అదేవిధంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. స్కాలర్‌షిప్‌రాక ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు.

నూతన విద్యా విధానం వల్ల విద్యార్థుల కు అనేక విధాలుగా నష్టం కలుగుతుందని కాబట్టి దానిని రద్దు చేయాలని విద్యార్థులు అందరూ కలిసి ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడికి తరలి రావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థినిలు అందరూ కూడా సావిత్రిబాయి పూలేను ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మమత మాట్లాడుతూ మహిళలందరూ సమాజంలో ఉన్నత రంగాలలో ఎదగాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగంగా స్త్రీలందరికీ సమానహక్కులు కల్పించాలని , సమాన వేతనాలు కల్పించాలని అన్నారు మహిళలకు పార్లమెంటులో సమానంగా కూర్చోవా లని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందకుండా దేశం అభివృద్ధి సాధించదు కాబట్టి మహిళల జీవితాల్లో సమాజంలో మార్పు రావాలన్నారు. మహిళలు చదువుకోకుం డా అభివృద్ధి చెందకుండా సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని అందుకే మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ కాబట్టి సమాజంలో మహిళలపై ఎలాంటి దాడులు జరిగినా ముందుగా అమ్మాయిల పైనే ప్రభావం చూపు తుంది కాబట్టి మహిళలు ఎన్నో నిర్బంధాలను తట్టుకొని అమ్మాయిలు అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ అక్షిత,కో-కన్వీనర్ జ్యోతి, నాయకులు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-గీసుగొండ



యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయసాధన కోసం కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఏలుకుర్తి హవేలి గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహం కోసం అయ్యే ఖర్చు నిమిత్తం రూ.70 వేలు ఆర్థిక సాయం అల్లం బాలకిషోర్ రెడ్డి అందించగా విగ్రహదాతగా వైస్ ఎంపీపీ రడం శ్రావ్య-భరత్ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని తన లక్ష్యాలను సాధించుకున్నారని అన్నారు, యువత కూడా ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్యాలను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేర్ల శ్రావణ్, మంద అనిల్ మంద సతీష్, యువరాజ్, పవన్ కళ్యాణ్, జగదీష్, శ్రీకాంత్, రఘు, ప్రణయ్, పవన్, చందు, కళ్యాణ్, ఉదయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

27వ జాతీయ యువజన ఉత్సవాలకు శ్రీకాంత్

నవతెలంగాణ-వర్ధన్నపేట



భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జనవరి 12 నుండి 16 వరకు మహారాష్ట్ర నాసిక్ నగరంలో నిర్వహించే 27వ జాతీయ యువజన ఉత్సవాలకు జాతీయ యువజన అవార్డు గ్రహీత, అంబేద్కర్ వాది జక్కి శ్రీకాంత్ ఆహ్వానం అందింది. మండలంలోని నల్లబెల్లికి చెందిన జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కడికే భారత ప్రతిష్టాత్మక పురస్కారమైనటువంటి జాతీయ యువజన అవార్డు రావడం ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవాలకు వెళ్లే అవకాశం లభించింది అని అన్నారు. తన సేవను గుర్తించి భారత ప్రభుత్వం అవార్డు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో సామాజిక సేవలో ముందు ఉంటానని తెలియజేశారు.

రాజకీయాలకతీతంగా ఆరు గ్యారెంటీ పథకాలు : ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నర్సంపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తా మని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 1,2,3 వార్డుల్లో, గుంటూరుపల్లిలో ప్రజాపాలన నిర్వహించారు. 1వ వార్డు అభయహస్తం కార్యక్రమాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మరాజ్యమే లక్ష్యంగా 6గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలను నుంచి దరఖాస్తులు స్వీకరించాక వంద రోజుల్లో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించనుందన్నారు. అధికారులు పారదర్శకంగా పని చేసి ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, సర్పంచ్ పార్నంది పా ర్వతమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సునిల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

ప్రజలకు జవాబుదారిగా విధులు నిర్వర్తించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-పరకాల

ప్రజలకు జవాబుదారీగా అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించేలా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు .గురువారం పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఆరుగ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించే విధానాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నిరుపేదల అభివద్ధి ధ్యేయంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ అమలు కార్డు కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం అధికారికంగా ప్రకటించింది అన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు అధికారులు ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత వార్డు పరిధిలోని అధికారులు కేటాయించిన ప్రాంతాల్లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషు, స్థానిక అవార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ,సిబ్బంది ,నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి చేసుకోవాలి



నవతెలంగాణ-పరకాల

ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత - రామకష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని నూతన మున్సిపాలిటీ కార్యాలయం, పట్టణంలోని వివిధ వార్డు పరిధిలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమం లో ప్రభుత్వం నిరుపేదలకు అందించే ఆరు గ్యారెంటీ అమలు పథకాల దరఖాస్తులను పరిశీలించి అధికారులు బాధ్యతగా దరఖాస్తులను తీసుకోవాలని అన్నారు. అనంతరం పట్టణంలోని ఆయా అవార్డుల్లో అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను తీసుకుంటున్న తీరును పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపి, అంగన్వాడీ టీచర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఐనవోలు

మండలం ముల్కలగుడెంలో సర్పంచ్ బండి పర్వతాలు, మండల కమిటీ సభ్యులు ముల్కలగుడేం అధ్యక్షతన గురువారం జిల్లా విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ దేశచరిత్రలో కనీవిని ఎరగని విధంగా లోక్‌సభ నుం చి 146 మంది సభ్యులను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. దేశరక్షణను ప్రధాని మోడీ గాలికొదిలేశారని విమర్శించారు.పార్లమెంటుపై ఆగంతకులు దాడి చేసిన అంశాన్ని లోక్‌సభలో చర్చించాలంటూ ప్రశ్నించిన ఎంపీలను మోడీ సర్కారు అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటుపై దాడి చేయడమంటే, ప్రజాస్వామ్యంపైన, రాజ్యాంగంపైన జరిగిన దాడిగానే భావించాలని చెప్పారు. పార్లమెంట్‌ను రక్షించుకోలేని బీజేపీ, మోడీ ఈ దేశాన్ని ఏరకంగా కాపాడుతారని ప్రశ్నించారు. ఘటనకు కారణమైన ఎంపీని ప్రశ్నించకుండా సమస్యను చర్చించాలని ప్రతిపక్ష ఎంపీలు అడిగినందుకు బహిష్కరణ చేయడం మోడీ-షా నిరంకుశ ధోరణులకు నిదర్శనం.

ఈ దాడితో ప్రపంచ దేశాల్లో భారత దేశ ప్రతిష్ట ఎంత దిగజారిందనేది ఆలోచించాలని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు, పార్లమెంట్ నుంచి బహిష్కరణ, స్వేచ్ఛ, భావ ప్రకటన లేకుండా నియంతత్వ పోకడలతో మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు దేశ సరిహద్దుల్లో ఏదో ఒక సంఘటన సృష్టించి దేశ ప్రజల్లో భావోద్వేగాన్ని రగిలించి అధికారంలోకి రావడం తప్ప ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం సిపిఎం, వామపక్షాలు, లౌకిక శక్తులు చేస్తున్న పోరాటంలో దేశభక్తులు, ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయవాదులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి నూతన ప్రభుత్వాన్ని అభినందించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో గుండెకారి మహేందర్, కే నారాయణరెడ్డి, రామ్ కుమార్, మోహన్ రావు, దీకొండ ఉప్పలయ్య, గుండెకారి బాబురావు, వరికాల్ గోపాల్ రావు, చాందయ్య చిన్న మహేందర్,విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-నల్లబెల్లి

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి తీసుకువస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం గురువారం మండలంలోని దస్తగిరిపల్లె, ఆర్షణపల్లి, మామిండ్లవీరయ్యపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహించగా తిరుపతిరెడ్డి పరిశీలించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చినటువంటి హామీలు, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజా పాలన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, శేఖర్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్‌సింగ్, జెట్టి రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ జిల్లా మునీందర్, ఇంద్రారెడ్డి, కృష్ణ, గ్రామాలపార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీలలో ఒకటి ఉచిత బస్ సౌకర్యం అమలు కాగా మిగిలిన 5 గ్యారంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని డిపిఓ జగదీశ్వర్ ప్రారంభించారు. గురువారం మండలంలోని లక్ష్మీపురం,నేరెళ్ల, గూనిపర్తి, మాదన్నపేట, గ్రామాలలో ప్రారంభించారు. గూడూరు, కమలాపూర్, కానిపర్తి, శంభునిపల్లి, ఇతర గ్రామాలలో, దరఖాస్తు ఫారాలను, ప్రజలకు చేసినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని లక్ష్మీపురంలో ప్రజాపాలన 6గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను ఎంపీడీవో బాబుతో, కలిసి డిపిఓ జగదీశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని మైకు ద్వారా దండోరా వేయించి తెలియజేసినట్లు తెలిపారు. జనవరి 6 వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకుంటామని దానికి ఏ గ్రామానికి, ఆ గ్రామంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విమల, డాక్టర్ రోహిత్, వెంకటరమణారెడ్డి,గూడూరు సర్పంచ్ అంకతి సాంబయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి వినీర్‌రెడ్డి, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

నవతెలంగాణ-పరకాల

తెలుగుదేశం పార్టీకి ఉమ్మడి జిల్లాలో పూర్వవైభాన్ని అందించేలా పార్టీని బలోపేతం చేస్తానని టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, కుడా మాజీ చైర్మన్ గట్టు ప్రసాద్ బాబు అన్నారు. గురువారం పట్టణంలో పరకాల, భూపాలపల్లి నియోజకవర్గ కార్యకర్తల విస్తత సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా అభివద్ధి ప్రజా శ్రేయస్సు కోసం 6 గ్యారంటీ కార్డుల అమలు తీరును ఏ విధంగా అందిస్తుందో కొంత సమయం దాకా వేచి ఉందామని అన్నారు. ప్రభుత్వ తీరు ప్రజలకు వ్యతిరేకంగా ఉంటే వెనువెంటనే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై ప్రతిపక్షంగా పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కందుకూరి సరేష్, మొక్కిరాల జనార్దన్ రావు, శ్రీధర్ ,చంద్రమోహన్ ,శ్రీనివాస్, నగేష్, సుధాకర్, వీరాంజనేయులు ,వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ, సర్వాపూర్, నార్లాపూర్, నర్సక్క పల్లి గ్రామాల్లో ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీల పథకాలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. కౌకొండలో 516 కుటుంబాలకు 142 దరఖాస్తులు, సర్వపూర్ 155 కుటుంబాలకు 20 దరఖాస్తులు, నార్లాపూర్‌లో 693 కుటుంబాలకు 123 దరఖాస్తులు, నరసప్పపల్లిలో 748 కుటుంబాలకు 55 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, నాగరాజు, డిటి సత్యనారాయణ, ఎంపీఓ అఫ్జల్, ఏ ఈ ఓ లు రాకేష్, పవన్ కళ్యాణ్, ఏపీవో రమాదేవి, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పిటిసి సుమలత కరుణాకర్, గ్రామ సర్పంచ్ లు మేకల రమేష్, తిప్పర్తి సాంబశివరెడ్డి, భోగి శ్రీలత రవీందర్, నీల సమ్మయ్య, ఎంపిటిసి మేకల సతీష్, కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్, జేసీబీ, ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం మట్టి తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు. గురువారం ఎస్సై పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పసరుగొండ శివారు ప్రాంతంలో ఒక టిప్పర్, ఊరుగొండ శివారులో ఓ జెసిబి, ట్రాక్టర్ అక్రమంగా మొరం తరలిస్తుండగా వాటిని స్వాధీన పరుచుకొని సీజ్ చేశారు. వీటి యజమానులైనా ఓర్సు సమ్మయ్య, మల్లయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రతి ఖాతాదారుడు బీమా చేసుకోవాలి

నవతెలంగాణ-కమలాపూర్

ప్రతి ఖాతాదారుడు బీమా చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దేవరకొండ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బ్రాంచ్ మేనేజర్ నరసింహారావు ఆధ్వర్యంలో ఖాతాదారులకు బీమా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రతి ఖాతాదారుడు బీమా చేసుకొని కుటుంబానికి భద్రత కల్పించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దేవరకొండ రమేష్ తెలిపారు. గతంలో వంగపల్లి గ్రామానికి చెందిన చీర సురేష్ నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మతి చెందారు. అతడు ఎస్బీఐలో జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ 20 లక్షల పాలసీ బాధిత కుటుంబ సభ్యులకు బీమా చెక్కును మతుడి భార్య ఉమ, కుమారుడికి అందజేసినట్లు జీఎం దేవరకొండ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్ సీనియర్ మేనేజర్ సాయికష్ణ బ్యాంక్ ఆఫీసర్ అపర్ణ క్యాషియర్ రాము, సీనియర్ మేనేజర్ సాయికష్ణ, బిపి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

బంజరపెల్లి ఎస్సీ కాలనీ కి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ సమక్షంలో గాలి అనిల్, సుమలత, మంద రాజు, సునీత, మంద శ్రవణ్, గాలి వుప్పుస్వమి, మంద రాజ్ కుమార్, మంద రమేష్, రామగిరి సుదర్శన్ గాలి బాబు గాలి యకాలక్ష్మీ జాన్ను నర్సయ్య మాసని ప్రకాశం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం జీడబ్ల్యుఎంసీ పరిధిలోని 4వ పెద్దమ్మగడ్డ, 5వ డివిజన్ కొత్తూరు జెండా కమ్యూనిటీ హాళ్ళలో గురువారం నిర్వహించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభల్లో ముందుగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సందేశాన్ని కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్‌గౌడ్ చదివి వినిపించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, గహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుండి రూ.10 లక్షలకు పెంపు గురించిన ఆరు గ్యారంటీలను అధికారంలోనికి వచ్చిన తరువాత అమలు చేస్తామని హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు. పతి డివిజన్ లోని ప్రజలకు దరఖాస్తు పత్రాలు అందుతాయని, ఎవరు కూడా ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రజాపాలన కార్యక్రమం డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ఉంటుంది కాబట్టి దరఖాస్తు పత్రాల కోసం అధైర్యపడవద్దన్నారు. రేషన్‌కార్డు లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, వరంగల్ మహాన గర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, తోట వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఎ.బారి, ఏసీపీ కిరణ్‌కుమార్, ఆర్డీవో ఎల్.రమేష్, తహశీల్దార్ విజయ్ కుమార్, నోడల్ అధికారి మేన శ్రీను, తదితర అధికారులు, సిబ్బంది తో పాటు ఆయా డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

55 డివిజన్‌లో అభయహస్తం ప్రారంభం

ప్రజా పాలనలో భాగంగ అభయహస్తం 6 గ్యారంటీలను జీడబ్ల్యుఎంసీ 55వ డివిజన్ వార్డు ఆఫీస్ భీమారంలో కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ గ్యారంటీల దరఖాస్తులను జనవరి 6వరకు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగాల ప్రేమ్ కుమార్, సంగాల సరోజన, జక్కుల శంతన్, సురేష్, కాంతుల్, జూనియర్ అసిస్టెంట్ బూర సందీప్, బిల్ కలెక్టర్లు రాహుల్, కిషోర్, మున్సిపల్ జావాన్ రెణుకుంట్ల సురేష్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది జయప్రకాష్, ఆర్పీలు, వివోలు, మున్సిపల్ సిబ్బంది, 55వ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన'ను సద్వినియోగం చేసుకోవాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-దామెర

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మండలంలోని తక్కలపాడు రైతు వేదికలో ప్రజా పాలనను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీల అమలుకు చివరి వరుసలో ఉన్న పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రజాపాలన కార్యక్రమాని ప్రభుత్వము కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అధికారులను గ్రామాలకు పంపి ఇంటింటికి వచ్చి అర్హులైన పేదవారిని గుర్తించేందుకు సమాచారం తీసుకోవడం జరుగుతున్నదని అన్నారు. అర్హులైన పేదవారు ప్రతి ఒక్కరు తమ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు. ప్రజా పాలన గ్రామసభల ద్వారా మహాలక్ష్మి' రైతు భరోసా 'గహజ్యోతి' ఇందిరమ్మ ఇల్లు' చేయూత పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల వారు ప్రజలలో అపోహలు సష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని వందకు 100శాతం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి తీరుతామన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులను గుర్తించాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఓ శారద, ఎంపీపీ కాగితాల శంకర్, సర్పంచ్ బింగి రాజేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి, తదితర నాయకులు, అధికారులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఔషధ దుకాణాల్లో అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉమ్మడి జిల్లాలోని మందుల దుకాణాల్లో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు గత నాలుగు రోజులుగా నిబంధనలు పాటించని 43 షాపు యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఔషధ నియంత్రణ సహాయసంచాల శాఖ అధికారులు డాక్టర్ రాజలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగు రోజులుగా హనుమకొండ, వరంగల్, జనగాం, ములుగు పట్టణ ప్రాంతాల్లో దుకాణాల్లో ఆకస్మికంగా చేశామన్నారు. రాష్ట్ర ఔషధ నియంత్రణ శాఖ డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు మత్తును కలిగించే తగ్గు మందులుటానిక్స్ యాంటీబయటిక్ వివిధ రకాల సంబంధించిన జబ్బులకు వైద్యుల సిఫారసు లేకుండా డాక్టర్లు రాసే మందులు కాకుండా వీరు ఇచ్చే మందుల ను వాడడం వల్ల ప్రజలకు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డాక్టర్ సిఫారసు లేనిది ఏ మెడికల్ షాపులోనూ టాబ్లెట్స్ అమ్మవద్దని ప్రతి మెడికల్ షాప్ మెడికల్ యాక్టివ్ ప్రకారం నిబంధనలు పాటించాలి నిబంధనలు పాటించని ఎడల కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ , జనగామ డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు డాక్టర్ కిరణ్ కుమార్, అరవింద్ కుమార్, బాలకృష్ణ, భూపాలపల్లి డ్రక్ ఇన్స్పెక్టర్ పావని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు గుడిబడి విద్యార్థులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు కాశిబుగ్గలోని గుడబడి (నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల) కి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రావు తెలిపారు. గురువారం పోచమ్మ మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్ లో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జూడో పోటీలలో గుడిబడికి చెందిన జింజునూరి విలోక్, నల్లతీగల వర్ష, సింగారపు మహల్యా లు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, కోచ్ లింగమూర్తిని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రావు అభినందించారు.

ప్రజలు ఆందోళన చెందవద్దు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్ని గ్రామాల్లో పైన తెలిపిన తేదీ ప్రకారం గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎలాంటి అపోహలు,ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన అందరి నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకుంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జా టోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.

యువత ఉజ్వల భవిష్యత్‌కు కృషి చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

నేటి యువత తమ ఉజ్వల భవిష్యత్ కోసం కషి చేయాలి అని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండలంలోని నారాయణపురంలో సాయంత్రం రాత్రి 8 గంటలకు పర్వతగిరి పోలీస్ ఆధ్వర్యంలో జాగతి పోలీసు కళాబందం బాల్య వివాహాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, షీ టీమ్, భరోసా, గంజాయి గుట్కా, గుడుంబా, డయల్ 100, సిసి టివి కెమెరాలు, సై బర్ నేరాలు, రోడ్డు, భద్రత, ఆత్మహత్యలు, మూఢ నమ్మకాలు, మేజిక్ షో కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

- ఆర్ఎల్.మూర్తి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్‌స్కాలర్, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భీమవరంలోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఆర్ఎల్.మూర్తి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రూ.7700కోట్లస్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎనాడు కూడా విద్యారంగ సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పట్టించుకోని విద్య రంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాన్నారు. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్య రంగానికి అధిక నిధులు కేటాయించి విద్యరంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు లేదంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలు ఉదతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, మంద వికాస్, రాజకుమార్, శివ సందీప్, అభిరామ్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీల అమలు

- వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ



నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకంలో అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణభాస్కర్ అన్నారు. వర్ధన్నపేట పురపాలక సంఘంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 1వ డివిజన్‌లో ఉదయం 8 గంటల నుండి 12గంటల వరకు వార్డు కౌన్సిలర్ సమ్మెట సుధీర్ అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. ఈ వార్డు సభకు టీమ్ లీడర్ అధికారిగా ఏవో రాంనర్సయ్య హాజరై మొదటగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించారు. అనంతరం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 2వ వార్డులో మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమాణి అధ్యక్షతన వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఈ వార్డు సభలో టీమ్ అధికారిగా రంగయ్య మండల విద్యాశాఖ అధికారి హాజరై ముఖ్యమంత్రి సందేశం ప్రజలకు చదివి వినిపించి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అమలు చేసేందుకు ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించే అందుకే గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ.జోనా, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, అధికారులు , నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామసభల్లో ప్రజల ప్రశ్నల పరంపర

కొత్త రేషన్‌కార్డుకు తెల్ల కాగితంపై దరఖాస్తు చేయాలన్న అధికారులు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీ పథకాల అమలు కోసం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలలో గ్రామస్తులు దరఖాస్తుపై అధికారులకు ప్రశ్నల వర్షం కురిపించారు. గ్రామ సభలో పాల్గొన్న టీం లీడర్ల తోపాటు, ఏడుగురు బృంద గ్రామస్తుల నుండి వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. మండలంలోని అప్పయ్యపల్లి, హుస్సేన్ పల్లి, ఆరేపల్లి, నరసింహులపల్లి గ్రామాల్లో గురువారం మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ తో పాటు టీం లీడర్లు తహసిల్దార్ సుభాషిని, ఎంపీవో రంజిత్ కుమార్ తో పాటు అధికారులు, స్థానిక సర్పంచుల అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తు ఫారాన్ని పంపిణీ చేయగా, పూరించిన దరఖాస్తులను గ్రామ సభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో గ్రామస్తులు అందించారు. రేషన్ కార్డు లేనివారు ప్రభుత్వం జారీచేసిన ఫారంలలో కొత్త రేషన్ కార్డుకు ఏ విధమైన సమాచారం లేకపోవడంతో ఎలా దరఖాస్తు చేయాలని అధికారులను ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అధిక సంఖ్యలో గ్రామస్తులు తమ సందేహాలు వెలిబుచ్చడంతో మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ తెల్ల కాగితంపై కొత్త రేషన్ కార్డు కోసం ఆధార్ కార్డు సమర్పిస్తూ పంచాయతీ కార్యదర్శి కి దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

అధికారులు పంపిణీ చేసిన దరఖాస్తు ఫారాలు సరిపోవడం లేదని జిరాక్స్ తీసి దరఖాస్తు చేయాలా అని ప్రశ్నించగా, జిరాక్స్ దరఖాస్తులను స్వీకరించమని, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి దరఖాస్తులు తెప్పించి అందజేస్తామని అధికారులు తెలిపారు. గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పలేక ఒకదశలో తలలు పట్టుకున్నారు. ప్రజా పాలన గ్రామసభల నిర్వాణపై అధికారులకు అవగాహన సదస్సులు నిర్వహించిన సమయంలో దరఖాస్తు ఫారం అధికారులకు ఇవ్వకపోవడంతో పూర్తిగా సందేహాలను నివత్తి చేసుకోలేక పోయామని అధికారులు చర్చించుకోవడం గమనార్హం.

గ్రామ సభలలో గ్రామస్తులు అడిగిన సందేహాలపై స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని, ఏఓ గంగా జమున, ఎంపీఓ రంజిత్ కుమార్, టీం సభ్యులు సందేహాలను నివత్తి చేశారు.

నేడు శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రారంభోత్సవం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం అనంతారంలో కొత్తగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి టెంపుల్ శుక్రవారం ఘనంగా ప్రారంభించి నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాగంగా గురువారం ఆలయ ఆవరణలో వేదపండితుల చేత హెూమం, కుంకుమార్చన, ద్వజస్తంబానికి పూజలు, ప్రతిష్టించే విగ్రహాల ఊరేగింపు తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా స్థానికులు అధిక సంఖ్యలో హజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, బంధు మిత్రులు, స్నేహితులు రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తౌటి దేవేందర్, నిర్వాహకులు యువరాజు, తిరుపతి, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైవుడ్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హార్డ్‌వేర్, ఫ్లైవుడ్ మణికంఠ షాపును గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా షాపు యజమాని మేడోజు నవీన్, బి.స్వప్న దంపతులు యశస్వినిరెడ్డిని సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తిగౌడ్, నాయకులు ఓడపెల్లి రవీందర్, భూక్య సజ్జన్, రెడ్డిరాజుల రమేష్, మీడియా ఇంచార్జీ రెడ్డిరాజుల ఎల్లప్ప, యూత్ నాయకులు ప్రకాష్, అనిల్, ఉమేష్, నిఖిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి సోమన్న ఆలయ హుండీల లెక్కింపు

సమకూరిన ఆదాయం రూ.24 లక్షల 79 వేల 478

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.24,79,478 వచ్చినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా ఈవో లక్ష్మీ ప్రసన్న గురువారం మాట్లాడుతూ ఆలయ ఆదాయ హుండీ లెక్కింపును చేపట్టామని తెలిపారు. 2023 ఆగస్టు 11 నుంచి 2023 డిసెంబర్ 28 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు, 140 రోజుల ఆదాయాన్ని ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్‌పెక్టర్ బి.సుమతి పర్యవేక్షణలో లెక్కించామన్నారు. హుండీలో అమెరికా కరెన్సీ నోట్లు 40 (325 డాలర్లు) వచ్చాయని ఈఓ తెలిపారు. హుండీ లెక్కిం పులో అర్చకులు సిబ్బంది, మహబూబాద్ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం : మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆర్ గ్యారంటీ పథకాలను జీచ్చితంగా అమలు చేస్తామని ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన గురువారం జనగామ మండలంలోని పెంబర్తి, వడ్లకొండ పట్టణంలోని 2, 11, 20, 22 వార్డులలో పాల్గొని పరిశీలించారు. ఈసందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే వందరోజుల సమయంలోపు అన్ని పథకాలను అమలు చేసిందని అర్హులైన వారందరికీ పథకాలను కృషి చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ప్రజాపాలన తెచ్చిందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం లోని నెల్లుట్ల, కుందారం గ్రామాలలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభ లో దరఖాస్తుల స్వీకరణ కా ర్యక్రమాన్ని అదనపు కలెక్టర్ సుహాసిని పరిశీలించారు. జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డిలు సందర్శించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సర్పంచి స్వరూపరాణ,ి భూపాల్ రెడ్డి, కుందారం గ్రామ సర్పంచ్ షాద సుగుణ, మైసయ్య ఎంపిటిసి మందపురం రజితఉపేందర్, ఎంపిడివో సురేందర్, తహశీల్దార్ వినయలత, ప్రత్యేక అధికారులు లత, ఎంపిఓ మల్లికార్జున్, ఎఈ శంకరయ్య, ఎపిఎం శంకరయ్య శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శిలు వివిధశాఖల అధికారులు ు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులకు అధికారులు సహకరించాలి: జడ్పీటీసీ

నవతెలంగాణ- లింగాలఘనపురం



దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం నెల్లుట్ల, కుందారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రావ ుసభ-ప్రజాపాలన కార్యక్రమానికి సర్పంచ్‌లు స్వరూప రాణి భూపాల్‌రెడ్డి, శాద సుగుణ మైసరాములు అధ్యక్షత వహించారు. ఈసం దర్భంగా జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పర్యటించి ప్రజలను దరఖాస్తు చేసుకొనే సమయంలో సహకరించాలని అధికారులను కోరారు. అభయహస్తం దరఖాస్తులో ప్రజలకు ఉన్న సందేహాలను ప్రభుత్వం పునరాలోచన చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి, నెల్లుట్ల ఉప సర్పంచ్ నర్సింగ ఏళ్ల స్వామి, కుందారం ఉప సర్పంచ్ ఎండీ ఖలీల్, సర్పంచ్ దుసరి గణపతి, జిల్లా నేతలు బొల్లంపల్లి నాగేందర్ , బోయిని రాజు, మాజీ ఎంపీటీసీ గుర్రం బాలరాజు, గొరిగి మల్లయ్య, కొత్తకొండ గోవర్దన్, గుర్రం బాలరాజు , జేగ్గం ఆనంద్ , నల్ల మైసయ్య , కొయ్యడా చంద్రయ్య , పెరాబోయిన కుమార్ , పెరబొయిన మధు, గాడిపెల్లి భాస్కర్, అంతగల్ల రామచందర్, ఆగరాజు, గోపాలదాసు ఉపేందర్, గొరిగి పద్మ కడకంచి కావ్య కోయ్యడ రాధిక, కొమ్మరాజుల నారసింహులు, అధికారులు తదితరులు ఉన్నారు.

ప్రజాపాలనకు అపూర్వ స్పందన

నవతెలంగాణ-నర్మెట్ట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజల వద్దకే ప్రజా పాలన అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి నర్మెట్ట మండలంలోని గ్రామాలలో అపూర్వ స్పందన వచ్చింది. మండ లంలోని అగపేట, బొమ్మకుర్ గ్రామంలో ప్రజల వద్ద అధికారులు దరఖాస్తులు స్వీక రించారు. ప్రజలకు అధికారులు అవగాహహన చేస్తూ 6 గ్యారంటీల గురించి వివరించారు. కొత్తగా రేషన్‌కార్డు దరఖాస్తులు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో బొమ్మకూర్ సర్పంచ్ శంకర్‌నాయక్, అగపెట సర్పంచ్ విజయప్రతాప్, ఎంపిడివో ఖాజా మోహినొద్దీన్ ఎమ్మార్వో వెంకన్నలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎడ్ల రాజు, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల రామచందర్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల రవీందర్, రైతుబంధు కోఆర్డినేటర్ సీనియర్ నాయకులు ఎడ్ల యాకయ్య, 50 మంది యూత్ నాయకులతో కలిసి గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థ లోకసభ ఎన్నికల్లో ఇప్పటిలాగే కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలిచేలా అందరూ సైనికుల పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దం రాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల వెంకటయ్య, ముప్పిడి ప్రతాప్, బిక్షపతి, టేకుమట్ల ఐలయ్య, బొమ్మినేని శ్రీకాంత్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్, ఎడ్ల నరసయ్య కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా పాలనలో పేదలకు న్యాయం: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి







ఆరు గ్యారెంటీల అమలు ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గ్రామాలకే ప్రజా పాలన గ్రామ సభలకు శ్రీకారం చుట్టారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గూడూరు, గోపాలపురం, చెన్నూరు, వావిలాల, నారబోయినగూడెం, గుడికుంట తండాల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. గోపాలపురం ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో పాటు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా డిఆర్డిఓ పిడి మొగులప్పలు ఆయా గ్రామాల్లోని గ్రామస్తులకు ప్రజాపాలన దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలన ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ.పదిలక్షల రాజు ఆరోగ్యశ్రీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి అమలు చేశారన్నారు. మరో ఐదు గ్యారంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, గడీల పాలనకు స్వస్తి పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. 1, 2024 జనవరి 6 వరకు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తారని, ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు సత్వర చర్యలు చేపడుతామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. అంతకుముందు గోపాలపురంలో గ్రామస్తులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతి, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసీల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీవో రవికుమార్‌లతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నాయకులు కోన్న వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తాం

దేవరుప్పుల:

ప్రభుత్వ ఫలాలను అర్హులైన పేదలందరికీ అందిస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని చిప్పరాళ్ళబండ తండా గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురువారం ఆమె పాల్గొని లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో మొట్టమొదటిసారిగా ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొస్తున్నారని, అర్హులైన వారందరూ ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా సమాచారం ఇచ్చి వారు కూడా దరఖాస్తు చేసుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంతో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద కుటుంబాలకు రూ.10 లక్షలతో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందుతున్నదని, పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ ఉమామహేశ్వర రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణమూర్తి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కొడకండ్ల:

కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ముందు అభయ హస్తం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన 15 రోజుల కాలవ్యవధిలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నిలబెట్టుకునేందుకు అభయహస్తం ద్వారా ఆరు గ్యారెంటీ ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దండంపెల్లి శ్రీలత సోమయ్య, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాట్లను పూర్తి చేయాలి



సోమన్న ఆలయంలో వసతులను పరిశీలించిన ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాట్లను పూర్తి చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజల సౌకర్యార్థం వసతులతో పాటు గోశాల నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీసోమేశ్వర ఆడిటోరియాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్ తో పాటు ఇతర సామాగ్రి ఏర్పాట్లు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



వస్త్రాలంకరణలో చిన్నారిని ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి

మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన సోషల్ మీడియా మండల నాయకులు గూడ జయలక్ష్మి రవీందర్ దంపతుల కుమార్తె శ్రీ చైతన్య పుష్పాలంకరణ కార్యక్రమంలో గురువారం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి చిన్నారి శ్రీచైతన్యను ఆశీర్వదించారు. ఈకార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనా రాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, మాజీ సర్పంచ్ గిలకత్తుల సుధాకర్‌గౌడ్, మొగుళ్ళ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడి దుర్మరణం

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్



రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దుర్మరణం పాలైన ఘటన గురువారం మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని విశ్వనాథ పూర్ గ్రామానికి చెందిన గుర్రపు నర్సింహ (35) తన బైక్ పై బుధవారం రాత్రి ఇంటికి వెళ్తున్న క్రమంలో వ్యవసాయ మార్కెట్ సమీపంలో బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు తెలిపారు. మృతునికి భార్య అన్నపూర్ణ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు చేరువయ్యేందుకు ప్రజా పాలన



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రజలకు చేరువయ్యేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనగా ప్రజా పాలన గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. గురువారం మండలంలోని అక్కపల్లిగూడెం, చంద్రుతండా, జిట్టగూడెం గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరిగే విధంగా నేటి నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్/జనగామ

జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని రెండో వార్డు, జనగామ మండలంలోని పెంబర్తి గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన కేంద్రాన్ని, దేవరుప్పుల మండలం బంజరుపల్లి తండా, లింగాలగణపురం మండలం నెల్లుట్ల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన కేంద్రాలను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దరఖాస్తులు 6 గ్యారంటీ పథకాల దరఖాస్తులు స్వీకరణ గురువారం ముఖ్యమంత్రి సందేహం వినిపించి ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు పైన చర్యలు తీసుకొని ఏర్పాట్లు కల్పించామని చెప్పారు. దరఖాస్తుదారులు సంబంధిత పారాలను కేంద్రాల వద్దనే తీసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులకు అధిక ధరలకు విక్రయిస్తే చూస్తూ ఊరుకోమని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా మూడు నియోజకవర్గాల పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన ఆర్గారంటీలు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందని, అధిక లబ్ధిదారులు ఉన్నచోట ప్రత్యేక ఏర్పాట్లు చేసి చివరి దరఖాస్తు తీసుకునేంతవరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఇన్చార్జ్ అపుపు కలెక్టర్ సుహాసిని, డిఎస్ఓ రోజా రాణి, డిఈఓ రాము, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, డిఎంఓ నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

లింగాలగణపురం:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు తొందరపడి తప్పులు రాయొద్దని నిధానంగా చదివి దరఖాస్తు నింపి 6వతేదీ వరకు ఇవ్వొచ్చనిచ ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు గురువారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒరిజినల్ దరఖాస్తులే తీసుకోవాలే తప్ప ఎలాంటి జిరాక్స్‌లు తీసుకోవద్దని, జిరాక్స్‌ల కోసం ప్రజలకు ఇబ్బందులు పెట్టొద్దని అధికారులు సమన్వయంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలు దరఖాస్తును క్షుణ్ణంగా చదివి తప్పులు లేకుండా నింపాలని తొందర ఏమీ లేదని 6వతేదీ వరకు ఇవ్వొచ్చని సూచించారు. దరఖాస్తులో ఉన్న వాటికి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించారు దరఖాస్తుల స్వీకరణ ఏర్పాట్లు చాలా బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు కుందారం లో 579, నెల్లుట్ల లో 547 గ్రామాలలో రెండు టీం పరిధిలో సుమారు 1126 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థల అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్ కుమార్, తహశీల్దార్ వినయలత, ఎంపిడివో సురేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నీలం రాజయ్య ఎన్నిక

నవతెలంగాణ-జఫర్ గడ్



జఫర్‌గడ్ గ్రామ కాంగ్రెస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నీలం రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలం నుంచి నీలం రాజయ్య కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నాడు. సేవలను గుర్తించి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా నీలం రాజయ్య విలేకరులతో మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన పార్టీ జిల్లా నాయకులు అన్నబోయిన భిక్షపతి, మంచాల ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, మండల నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందేలా చిత్తశుద్ధితో కృషి చేనున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి: వైద్యాధికారి ప్రశాంత్

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని జిల్లా వైద్యాధికారి ప్రశాంత్ వైద్యాధికారులతోపాటు వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని చీమలబావి తండా సర్పంచ్ లాకావత్ రాములమ్మ గురువారం పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించి మగ బిడ్డకు జన్మనివ్వడం పట్ల జిల్లా వైద్యాధికారి ప్రశాంత్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధి ప్రసవించడం స్ఫూర్తిదాయకమన్నారు. మండలంలోని గర్భిణీ మహిళలు సర్పంచ్ రాములమ్మను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు దృష్టి పెట్టాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ధృఢ సంకల్పంతో వైద్యులు ఆసుపత్రిలో ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులను ప్రజలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ప్రజలకు అవగాహన కల్పించి నమ్మకం పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. జనాభాను నియంత్రించేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఆపరేషన్లు చేయకుండా సాధారణంగా ప్రసవించే విధంగా వైద్య సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్‌గౌడ్, సిహెచ్ సి వైద్యాధికారి ఎండి. మస్రత్, యుపీహెచ్ సి వైద్యాధికారులు రవి రాథోడ్, స్ఫూర్తి, సీహెచ్ఓ రమ, అంజలి, ఏఎన్ఎం బండి వనజ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రోడ్డుపనుల్లో నిర్లక్ష్యం

రోడ్డు సైడ్ లకు రాళ్లు పోస్తున్న కాంట్రాక్టర్

నవతెలంగాణ-పాలకుర్తి



రోడ్డు మరమ్మత్తు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించడంతోపాటు గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లకు సైడ్ లో మెత్తటి మొరం పోయాల్సిన కాంట్రా క్టర్ రాళ్లతో కూడిన మొరం పోసి చేతులు దులుపుకుంటున్నారని విమ ర్శలు వస్తున్నాయి. గత రెండేళ్లుగా చేపట్టిన రోడ్డు విస్తరణలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ మండలంలోని శాతాపురంలో గత నాలుగు నెలల క్రితం సిసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. సీసీ రోడ్డుకు ఇరువైపులా మెత్తటి మొరం పోయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా రాళ్లమొరం పోశరని గ్రామస్తులు గురువారం తెలిపారు. నిత్యం జనాలతో రద్దీగా ఉండే రోడ్డు పక్కనే రాళ్ల మొరం పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని మెత్తటి మొరం పోసే విధంగా, నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరారు.

ప్రజాపాలన కార్యక్రమంలో 15428 దరఖాస్తులు స్వీకరించాం: కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాపాలన కార్యక్రమం క్రింద అభయ హస్తం గ్యారెంటీల క్రింద అమలు చేసే పథకాలకు అర్హులైన వారినుండి మొదటిరోజు 15428 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. జిల్లాలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ లలో ఈ నెల 29,30 తేదీలలోను, 2024 జనవరి 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఉదయం 8గంటలనుండి 12గంటల మధ్యాహ్నం వరకు, 2గంటల మధ్యాహ్నం నుండి సాయంత్రం 6 గంటలవరకు కౌంటర్ లు ప్రతి 100 మందికి ఒకటి చొప్పున ఏర్పాటు చేశామని టెంట్, కుర్చీలు, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, వైద్య శిబిరం, వీల్ చైర్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలియజేసారు.ప్రభుత్వమే ఉచితంగా దరఖాస్తులను అందిస్తున్నదని, ఎట్టి పరిస్థితుల్లో ను కొనుగోలు చేయరాదన్నారు. పూరించడానికి కూడా ప్రభుత్వం రిసోర్స్ పర్సన్ లను, అంగన్వాడీ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం:

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జీవో 317 ద్వారా వివిధ జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టిఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రంగాపురం పాఠశాలలో టిఎస్ టిటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల బదిలీలలో వేరే పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు రిలీవ్ చేయాలని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బదిలీ మరియు పదోన్నతులు కల్పించాలని, ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 3 ద్వారా పదోన్నతులు కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొత్త ప్రభుత్వం అయినా ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ, ఫిట్మెంట్ అందించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్, మండల అధ్యక్షులు బావుసింగ్, ప్రధాన కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్‌నాయక్, రంగన్న, రవీందర్, రామారావు, చిరంజీవి, రాజన్న, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి: కమిషనర్ సరస్వతీ

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 1,2,3,4, వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఎనమనేని శ్రీనివాసరావు, మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ గ్యారంటీల పథకం అమలుకు కృషి: ఆర్డీవో

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ గ్యారంటీల అమలుకు ప్రజా పాలన గ్రామసభల శ్రీకారానికి చూస్తు న్నట్లు తద్వారా ఈ పథకాలకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు అన్నారు. గురువారం మరిపెడ మండలంలోని దారావత్ తండా ,అమనాయక్ తండ, గిరిపురం, ఎలమంచతండా, వెంకట్య తండా లో ప్రజా పాలన కొనసాగింది. ముందుగా ధరావత్ తండాలో జరిగిన గ్రామసభకు ఆర్డీవో నరసింహారావు, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యుగంధర్ రెడ్డిలు పాల్గొన్నారు. దరఖాస్తులు ఇచ్చిన వారికి రసీదులు ఇవ్వటం జరుగుతుందని, 28 నుండి జనవరి ఆరో తారీకు వరకు కొనసాగే ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని ఆర్డీవో నరసింహారావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ డీ సైదులు, సీఐ ఎల్. రాజు, ఎంపీడీవో కే ధన సింగ్, ఎస్సై మౌలానా, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి భూక్య వీరా సింగ్, ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, పిఆర్ ఏ ఈ శ్రీనివాస్ నాయక్, ఆర్ఐ భూక్య నందానాయక్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ధరావత్ సక్రి, ధరావత్ పద్మ, పెద్ద బోయిన జనార్ధన్, బానోతు పార్వతి, భూక్య మన్సూర్, గుగులోతు సురా నాయక్, పంచాయతీ కార్యదర్శులు ఓంకార్ రెడ్డి, నజియా, సరిత, లావణ్య, రామోజీ, సజన రెడ్డి, ఏ.రవి, జె.రాధిక, హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-చిన్నగూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల ప్రజా పాలన దరఖాస్తులను గురువారం మండలంలో ఉదయం 6 గంటల నుండి రెండు గంటల వరకు గుండంరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పగిడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు పట్ల సలీమా గంగన్న, శిరీష మంగీలాల్ అధ్యక్షతన ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. గుండంరాజుపల్లి గ్రామంలో 509 కుటుంబాలకు 353 మంది దరఖాస్తులను స్వీకరించారు. పగిడిపల్లి గ్రామంలో 239 కుటుంబాలకు 147 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. డీపీఓ హరి ప్రసాద్ దరఖాస్తుల సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్, ఎమ్మార్వో మహబూబ్ అలీ, ఎంపీఓ యాకయ్య, విద్యుత్ ఏఈ నవ్య, మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై సంతోష్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు రిజిస్ట్రార్ హరికోట్ల రవి



నవతెలంగాణ-మహబూబాబాద్

అభ్యుదయ భావాలతో ముందుకు సాగుతున్న అంబేద్కర్ ఆశయ సాధకుడు జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శ ప్రాయుడుగా నిలుస్తున్నారని మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ తస్లీమ మహమ్మద్ అన్నారు హరికోట్ల రవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మహబూబాబాద్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న అనాథ శరణాలయంలో హరికోట్ల రవి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు బాలబాలికలకు బట్టలు పంపిణీ చేశారు అనాథ శరణాలయంలోని బాలబాలికలతో కలిసి భోజనం చేసి వారిని ఉత్సాహ పరిచారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తస్లీమా మహమ్మద్ మాట్లాడారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన హరికోట్ల రవి ఇక్కడి ప్రజలతో మమేకమై ఆదర్శప్రాయంగా అని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించారని తెలిపారు. హరికోట్ల రవి భవిష్యత్తులో మరింతగా ఎదగాలని, దేశ సేవలో కి రావాలని, రవి సేవలు బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా దస్తావేజులేక సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామనబోయిన ప్రకాష్, సామాజిక సేవా కార్యకర్తలు పెళ్లి సుధాకర్, అంబాల శివకుమార్, అనాథ సేవా సంఘం ఆశాభవన్, నిర్వాహకుడు విజయకుమార్, పాస్టర్ లివింగ్ వాటర్ వన ప్రేమికుడు దైద వెంకన్న, సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రవిలు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన బుడిగ సతీష్ గౌడ్

నవతెలంగాణ-గూడూరు



తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కాంగ్రెస్ నాయకులు బుడిగ సతీష్ కలిసి శాలువాతో సత్కరించారు: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన సభలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బుడిగె సతీష్ మర్యాదపూర్వకంగా కలిసారు.

ప్రజా సంక్షేమం కోసమే ప్రజాపాలన: ఎమ్మెల్యే మురళీనాయక్





నవతెలంగాణ-మహబూబాబాద్

తమ జీవితాల్లో మార్పు రావాలని అభివృద్ధి జరగాలని సంక్షేమం వెల్లి విరియాలని అందరి బతుకుల్లో ఆనందం కనిపించాలని ఎంతో ఆశ, ఆకాంక్షతో ఓటు వేసి గెలిపించిన ప్రజల జీవితాల్లో మార్పు కోసమే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు ప్రజాపాల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు, మహబూబాబాద్ మండలం ఒకటో వార్డు 29వ వార్డు మల్యాల గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన సభలలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు 29వ వార్డులో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ను సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సు ర్ణపు సోమయ్య శాలువా కప్పి బొకే అందజేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలపేరుతో చేపట్టిన పథకాలలో ఇప్పటికే ఒక గ్యారెంటీ అమలు చేశామని మిగిలిన 5 గ్యారెంటీ అమలు కోసం అభయ హస్తం ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తుల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఆర్డీవో అలివేలు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి డీఎస్పీ సత్యనారాయణ జిల్లా అధికారి సూర్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజాన్ని అధ్యయనం చేయాలి

విద్యార్థులు క్రమశిక్షణతో కూడుకున్న విద్య ద్వారా మీ లక్ష్యాలను చేరుకోవాలని, అవి సాధించడానికి నిరంతరం చదువుతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు గురువారం మహబూబాబాద్ లో ప్రభుత్వ బాలికల కళాశాలను ఎమ్మెల్యే సందర్శించి మాట్లాడారు . నేను సైతం విద్యా అవకాశాలు పొందడానికి ఎంతో ప్రయత్నించి నా లక్ష్యాన్ని చేరుకున్నానని ఈరోజు ఒక డాక్టర్‌గా ఒక ఎమ్మెల్యేగా మీ ముందు మార్గదర్శకత్వాన్ని ఇస్తున్నానంటే దాని వెనుక ఎంతో శ్రమ, పట్టుదల ఉందన్నారు. కళాశాల క్రీడల కొరకు స్థలాన్ని, ఇతర సమస్యలను, త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ మురళి నాయక్ ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల వివిధ గ్రూపులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నోటుబుక్కులను బహుకరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, చుక్కల ఉదయ చందర్, మహమ్మద్ ఖలీల్, అధ్యాపక, అధ్యాపకేతర విద్యార్థి బృందం పాల్గొన్నారు.

ప్రజా పాలనతో సకల జనులకు మేలు : ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రజా పాలనతో సకల జనులకు మేలు కలిగేలా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్బీ తండా, బీసీ తండా, బావోజీ తండా, రెడ్డికుంట తండాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. బావోజీ తండాలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లోని ప్రతి పథకాన్ని అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇది దొరల పాలన కాదని, ప్రజా పాలన అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున మొత్తం మండలంలో 101 ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 417 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్, తహశీల్దార్ వీరంగటి మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, పీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సర్పంచ్‌లు తారాపుల్ సింగ్, పద్మ దేవేందర్, బానోత్ జగ్గా నాయక్, బానోత్ జమున గోపాల్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ యాదవ్, దుంపల శ్యాం, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు హామీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూర్ రూరల్:

ఆరు హామీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరు హామీల అమలుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని పత్తేపురం గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.అధికారులు స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ఆధారంగా అర్హులైన వారిని ఆయా సంక్షేమ పథకాల లబ్ధికి ఎంపిక చేస్తామని తెలిపారు.ఉద్యోగులు విసుక్కోకుండా దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడి మంచి కార్యక్రమం చేపట్టామనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురావాలన్నారు.జనవరి 6 వరకు జరిగే



ప్రజా పాలన విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాల్లో రెండు అమలు చేశామని త్వరలో మిగత హామీలను అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో సింగారపుకుమార్, సర్పంచ్ గూడెల్లి సోమనరసమ్మ వెంకన్న, కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, ఎంపీఓ గౌస్, వైద్యాధికారి డాక్టర్ జ్వలిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని పేదలకు పంచడమే ప్రజాపాలన లక్ష్యం: ఎమ్మెల్యే రామచంద్రునాయక్





నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు. గురువారం మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో 1,15, 2,6 వార్డులలో ప్రజాపాలన సభలు కొనసాగుగా 6 వ వార్డులో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల పాలన అంతమైపోయి, ప్రజా పరిపాలన అమల్లోకి వచ్చినాక చివరి వరుసలో ఉన్న పేదవాడికి సైతం సంక్షేమ పథకాలు అందించాలని సంకల్పంతో ఆర్ గ్యారంటీల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజా పాలన ఉద్దేశం ప్రజలకు చేరదీసేందుకే నిస్సహాయులకు సహాయం చేయడమేనన్నారు. 28 నుండి జనవరి 6 వరకు జరిగే గ్రామసభలో ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడానికి ఆరు గ్యారంటీల అమలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. లబ్దిదారులకు ఎమ్మెల్యే రసీదు అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూగులోత్ సింధూర, తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, డిఎస్పి వెంకటేశ్వర బాబు, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు, కౌన్సిలర్లు కౌసల్య గణేష్, దారావత్ శ్రీనివాస్ నాయక్, బోడ పద్మ, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, నాయకులు షేక్ అజ్జల్ పాషా, కాలం రవీందర్ రెడ్డి, అప్సర్ పాషా , గుగులోతు రవి నాయక్ , ఐలుమల్లు, ప్రవీణ్ నాయక్, మున్సిపల్ సిబ్బంది ఇతర శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

మహబూబాబాద్:

రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దనాగారం స్టేజి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తులను లబ్ధిదారుల నుంచి స్వీకరించి లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. .ప్రజల వద్దకే పాలన అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఎలాంటి పైరవీలకు అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సుధాకర్, ఎంపీడీవో భారతి, ఎంపీఓ సోంలాల్, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మండల విద్యుత్ అధికారి పాండు నాయక్, పంచాయతీరాజ్ డిఈ నర్సింగ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మాలతి రెడ్డి, సీతారాం నాయక్, రామకృష్ణ, సోమలింగం, వెంకట్ రెడ్డి,ఎండి రఫీ, అనిల్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

ప్రోటాకాల్ ఉల్లంఘన పై విమర్శలు

ప్రభుత్వ పరంగా నిర్వహించే ప్రజా పాలన గ్రామసభ వేదికపై డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ సతీమణి జాటోత్ ప్రమీల కూర్చోవడం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌ను సన్మానించే క్రమంలో భార్యాభర్తలను సన్మానించాలనే ఉద్దేశంతో ప్రమీలను వేదిక పైకి ఆహ్వానించారు సన్మాన అనంతరం కూడా ప్రమీల వేదికపైనే కూర్చొనిపోయారు. అదే వేదికపై జిల్లా అధికారులు కూడా ఉండడం ప్రోటోకాల్ ఉంగన జరుగుతున్నా పట్టించుకోవడంలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జెండాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రామచంద్రునాయక్



నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భవ దినోత్సవం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇన్‌ఛార్జ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గురువారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, చాపల బాపురెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ధరావత్ సోమన్న, మెరుగు మల్లేశం గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, పూనం రోజా ప్రభుదాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిపెడ:

కాంగ్రెస్ పార్టీ జయంతి ఉత్సవాలను మరిపెడలో ఘనంగా నిర్వహించారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఎగరవేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే పలు సంక్షేమ పథకాలు పేదలకు అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెళ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, నాయకులు అఫ్జల్ పాషా ,అప్సర్ పాష, గుగులోతు రవి, ఐలుమల్లు, గుండ గాని వెంకన్న, అల్వాల ఉపేందర్, దస్రు నాయక్, బోడ రవి, అలవాల శ్రీనివాసరావు, శానవాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం మండలంలో గురువారం ప్రారంభమైంది. మండల పరిధిలోని మొట్ల తిమ్మాపురం, బాల్యతండా, ఇసుకమేది, నారాయణపురం గ్రామపంచాయతీలలో గురువారం ప్రజల వద్ద నుండి ప్రజా పాలన దరఖాస్తులను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా తహశీల్దార్ ఇమ్మానియల్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులు గ్రామపంచాయతీ ద్వారా ప్రజలకు అందుతుందని, ప్రజలు ఆదరఖాస్తులను పూర్తిగా నింపి సంబంధిత జిరాక్స్ లను జతచేసి అధికారులకు అందజేయాలన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ ను ఢీ కొట్టిన ట్రాక్టరు.. తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-గార్ల



అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ ట్రాన్స్ ఫార్మర్ ను ట్రాక్టరు కొట్టగా పెను ప్రమాదం తప్పిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో ఓ మూల మలుపు వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను అర్ధరాత్రి సమయంలో ఓ గుర్తుతెలియని ట్రాక్టరు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో వేగంగా ఢీ కొట్టగా స్తంభం పూర్తి గా విరిగి ట్రాక్టర్ పై పడటంతో ట్రాక్టర్ డ్రైవర్ మల్లేష్ తో పాటు, తెగిపడిన విద్యుత్ తీగలతో స్థానికుల కు ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు ఎఈ మహేందర్ బాబు అధ్వర్యంలో ధ్వంసం అయిన విద్యుత్ స్తంభంకు మరమ్మత్తులు చేపట్టి నూతన స్తంభాన్ని పునరుద్ధరించారు.

ప్రతి కుటుంబానికి అండగా ఉంటా: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన ఎరుకల సోమక్క (68) ఇటీవల మృతి చెందారు. భార్య మృతిని తట్టుకోలేక ఐదు రోజులకే ఆమె భర్త ఎరుకల రాములు (85) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, దుంపల శ్యామ్, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికష్ణ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గద్దల స్వామి, నాయకులు ముత్తినేని సోమన్న, ఎండీ ముక్తార్ పాషా, కన్నె సతీష్, బండి లచ్చయ్య, ఎరుకల యాకయ్య, కన్నె సంతోష్, నాగన్న, చింతకింది ఆంజనేయులు, వేణు, సంపత్, రాజేష్, రాకేష్, చింతల రాకేష్ తదితరులు ఉన్నారు.

ప్రజల వెంట నడిచేది 'నవతెలంగాణ'

- ఐటీడీఏ డీడీ పోచం



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

నిత్యం ప్రజల సమస్యలను బాహ్య ప్రపంచానికి తెలియజేస్తూ ప్రజలతో ప్రజల వెంట నడిచేది నవ తెలంగాణ పత్రిక అని ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోచం అన్నారు. గురువారం డిడి ఛాంబర్ లో నవతెలంగాణ 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను డీడీ పోచం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పత్రిక క్యాలెండర్ లోని ప్రతి పేజీ కూడా చూడ ముచ్చటగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపే పత్రిక అని తెలిపారు. పత్రికల వలన ప్రతిరోజు ఏక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలం లోని రాఘవపట్నం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం సందేశంను ఎంపిఓ సాజిదా బేగం చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న మండలాలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 36 బందాలతో కౌంట ర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రజా పాలన సభల నిర్వహణ సమయంలో ఇబ్బం దులు ఎదుర్కోకుండా ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేశామ ని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని అన్నారు. అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్‌గా ఒక దరఖాస్తు స్వీకరి స్తామని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలకు ప్రతిరోజు వచ్చే దరఖా స్తులను అధికారులు ప్రతిరోజు సంబంధిత మండల ప్రత్యేక అధికారులకు, ఎంపీడీవోలు, తహసిల్దార్లకు అప్పగించి పూర్తి వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఏఈ క్రాంతి, ఏఈఓ ధారసింగ్, ఏపిఎం నాగేశ్వర్ రావు, ఐసిడిఎస్ సుపర్వైజర్ అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ, రాంనగర్ మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూపాలపల్లి సీఐ రామ్‌నర్సింహరెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు పథకాలకు ఒకటే దరఖాస్తు

- జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ



ఏటూరునాగారం ఐటీడీఏ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల గ్యారెంటీల కోసం ఒకటే దరఖాస్తు రూపొంచారిన, ఫారంను వివరాలతో నింపి అధికారులకు అందజేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. గురువారం మండలంలోని చెల్పాక, అల్లంవారిఘణపురం పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తులను స్వీకరించే కార్యక్ర మాన్ని ఆమె పరిశీలించారు. అక్కడ దరఖాస్తు దారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ అంశాలలో ఎలాంటి దరఖాస్తులు వస్తున్నాయని, లబ్దిదా రులకు అర్థం కాకపోతే ప్రభుత్వ ఉద్యోగులు వారికి వివరించాలన్నారు. ప్రతి దరఖాస్తులను నమోదు చేసుకొని అప్‌లోడ్ చేయాలన్నారు. విధులు కేటా యించిన ఉద్యోగులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. ఎవరు నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్ సజన్, ఎంపీడీఓ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్, సర్పంచ్ పలక చిన్న, ఏఓ వేణుగోపాల్, ఏఈఓ రాజు, పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్‌రావు, సందీప్, చెల్పాక సర్పంచ్ సుమతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓ సందర్శన

ఏటూరునాగారం మండలంలోని చెల్పాక పంచాయతీలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి తనిఖీ చేశారు. అక్కడ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

కట్టుదిట్టంగా నిర్వహించాలి : జిల్లా ఎస్పి గౌష్ ఆలం



ములుగు : డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న భరోసా సెంటర్లను జిల్లా ఎస్పీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో గల అన్ని గ్రామ పంచాయతీల్లో కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఇందుకు పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం



మహాదేవపూర్ : మండలంలోని కుదురుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని కుదురుపల్లి గ్రామ సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య గురువారం ప్రారంభించారు. జెడ్పీటీసీ గుడాల అరుణ, సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ గోగుల లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ అశోక్, తదితరులు పాల్గొన్నారు. రాపల్లికోట, పెద్దంపేట, మద్దులపల్లి, మెట్‌పల్లి, కుదురుపల్లి గ్రామపంచాయతీలో ప్రజల వద్దకు పరిపాలన కార్యక్రమం నిర్వహించారు.

దరఖాస్తుల స్వీకరణ



మంగపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపా లన కార్యక్రమాన్ని గురువారం మండలంలోని బిక్షంపేట గ్రామంలో తహసీ ల్దార్ భైరి వీరస్వామి, ఏటూరునాగారం సీఐలు దరఖాస్తులను స్వీకరించి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిమ్మగూడెంలో ప్రత్యేకాధికారి, నర్సాయిగూడెం గ్రామంలో ఎంపిడిఓ కర్నాటి శ్రీధర్, ధోమేడలో ఎంపిఓ మమత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీల వద్ద సందేహాల నివత్తికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఇన్‌చార్జిల ద్వారా దరఖాస్తులను తీసుకున్నారు. అధికారులు డీటీ మల్లేశ్వర్ రావు, జూనియర్ అసిస్టెంట్ నంద కిషోర్, కాంగ్రెస్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యంపెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

- 6 గ్యారంటీలను అమలు చేస్తాం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 16వ వార్డు, భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ సభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం గురించి వివరించారు. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా లబ్ధిదార్ల ఎంపిక జరుగుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో భూ సమస్యలను పరిష్కరించడానికి సర్వే చేపడుతామని, భూ సర్వే ఆధారంగా అర్హులను ఎంపిక చేసి వారికి పట్టా పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. గతంలో రైతు బంధు పథకం కింద అనర్హులకు లబ్ధి జరిగిందని, వాటిని సరి చేసి క్షేత్రస్థాయిలో దున్ని సాగు చేసే రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తామన్నారు. వచ్చే పంట నుంచి ధాన్యం క్వింటాళ్ల పై రూ.500 బోనస్ అందిస్తామన్నారు. అర్హులైన మహిళలకు నెలకు రూ.2500, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల మొదలగు పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ అందిస్తామని అన్నారు. ఇటీవల వరదలకు 124 చెరువులు తెగి ప్రవాహంలో 1100 మూగజీవులతోపాటు 5 గురు కొట్టుకు పోయారని, 40 వేల ఎకరాలలో ఇసుక మెటలు వేసాయని, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ తో రివ్యూ చేసి 70 పెద్ద చెరువుల గుర్తించి రూ.30 కోట్ల విలువైన చెరువుల మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో మరమ్మతులు చేనడతామన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్ గౌడ్, చల్లా రేణుక, కురిమిళ్ళ రజిత శ్రీనివాస్, ఎస్ ఎం కొత్తపల్లి సర్పంచ్ పెరుమాండ్ల రఘు, తదితరులు పాల్గొన్నారు.





ప్రజల కష్టాలు తొలగించేందుకే ప్రజా పాలన

గణపురం : ప్రజల కష్టాలు తొలగించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన 6 గ్యారంటీ పథకాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలంలోని పరుశురాం పల్లి ధర్మారావు పేట, గణపురం గ్రామాలలో ఆరు గ్యారెంటీల పథకం వినతులను కలెక్టర్ భవిష్ మిశ్రాతో కలిసి స్వీకరించారు. ప్రభుత్వ 6 గ్యారంటీలను నూరు శాతం అమలు చేస్తామన్నారు. ఈ పథకాలలో దళారులు మాయమాటలు నమ్మవద్దని తెలిపారు. ఈ నెల 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉంటారని వారికి దరఖాస్తులు ఇవ్వాలన్నారు గ్రామాల్లో లేనివారు నిరుత్సాహం చెందవద్దని, ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు. తన ఛాంబర్‌లో ప్రతి బుధవారం స్వయంగా నేనే కూర్చుంటానని ఏదైనా సమస్య ఉంటే అక్కడికి రావాలన్నారు. కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు నూరు శాతం అమలు చేస్తామన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం, ఎంపీపీ రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, సర్పంచులు తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, ఆగమ్మ నారాగానికి దేవేందర్‌గౌడ్, తాసిల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో అరుంధతి, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, కోఆప్షన్ చోటామియా పాల్గొన్నారు



పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎం లక్ష్యం

మొగుళ్ళపల్లి : ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందించి న్యాయం చేయాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో సర్పంచ్ మోటె ధర్మారావు అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన కార్యక్రమంకు ఆయన హాజరై అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలను అందజేస్తామని తెలిపారు. ప్రత్యేక అధికారి ప్రత్యేక అధికారి సునీత, తహసీల్దార్ సునీత, ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి, ఎంపిడిఓ కష్ణవేణి,పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, టౌన్ అధ్యక్షుడు క్యాత రాజు రమేష్, ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము,నాయకులు పోలునేని లింగారవు, తక్కలపల్లి రాజు, రఫీ, పున్నం చందర్‌రావ్, జయపాల్ రెడ్డి, బక్కిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పేదల అభివద్ధే ప్రజా పాలన లక్ష్యం

టేకుమట్ల : పేద ప్రజలను అభివద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పొలాల సరోత్తమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు నూతన ఎమ్మెల్యేను పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్మానించారు. అనంతరం ఎంపీఓ గ్రామ సభలో మందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీనత పేద వర్గాల ప్రజలను అభివద్ధి చేయడం కొరకే ప్రజా పాలన కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో భూ సమస్యలు పరిష్కరించడానికి సర్వే చేపడతామని, పట్టాలు రాని రైతులకు సర్వే ఆధారంగా పట్టాలు ఇస్తామని అన్నారు. తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేష్, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శతాబ్దానికి పైగా పార్టీకి వెన్నంటి ఉంటూ నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు కదులుతోన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలకు భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా నాయకుడు దూడపాక శంకర్, ఎంపీపీ రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, కోఆప్షన్ చోటేమియా, సర్పంచులు మాదం మమతసుధాకర్, విజయ అశోక్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కష్ణ, నాయకులు మామిండ్ల మల్లికార్జున్, కట్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షులు ఎండీ ఖాన్ ఆధ్వర్యంలో

మహాదేవపూర్ : మండల కేంద్రములో పార్టీ మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీపీ రాణి బాయి, సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, మండల అధికార ప్రతినిధి శివరాజు,కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ పద్మ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముకేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సోహైల్, సీనియర్ నాయకులు నాగరాజు, రవిచందర్, చాంద్, మేహరాజ్, కష్ణమూర్తి, వంశీ, గట్టయ్య, అక్తర్, కలీం, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. జెండా ఆవిష్కరించి,స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నిరుపేదల పక్షాన నిలబడే ఏకైక పార్టీని,సబండా వర్గాలకు సంక్షేమ,అభివద్ధి పథకాలు అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









ములుగులో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ములుగు : ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి ఇందిరమ్మ విగ్రహానికి పూల దండ వేసి కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. గొప్ప చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో నేను ఉండి ప్రజా సేవ చేస్తున్నందుకు గర్వాంగా ఉన్నదని అన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీ జెండావిష్కరించిన జిల్లా అధ్యక్షుడు అశోక్

గోవిందరావుపేట : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 136వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకష్ణ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆడంబరంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీజీని ప్రధాని చేయడమే మన మందున్న లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఏర్పర్చుకున్నామని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరికీ వివరిస్తూ అందరికీ సంక్షేమ పథకాలు అందలా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





మంగపేట : కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లో గల వైఎస్ఆర్ విగ్రహం వద్దకాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సంధర్భంగా జయరాంరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల మెరుగైన జీవనానికి కాంగ్రెస్ పార్టీయే భరోసా ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమగ్రాభివద్ధిని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అయ్యోరి యానయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, హిదాయతుల్లా, ముత్తినేని ఆదినారాయణ,పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మండవ రామకష్ణ, మహమ్మద్ హుస్సేన్, సంగెం కోటి తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను మంత్రుల సందర్శన

- ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు(శుక్రవారం) భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ సందర్శనకు వస్తున్న మంత్రుల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మంత్రుల పర్యటన ప్రదేశాలను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ అన్నారం బ్యారేజీ సందర్శనార్థం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్‌రావు వస్తున్నారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మంత్రుల బృందం బయలుదేరి ఉదయం 11.30 గంటలకు మేడిగడ్డ బ్యారేజీ వద్దకు చేరుకుంటారని, మేడిగడ్డ బ్యారేజీ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ ఈఎన్సీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహిస్తారని అన్నారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం సుందిళ్ల బ్యారేజీల నష్టం పై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి క్యాంపు కార్యాలయానికి తిరిగి వెళ్తారని అన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు పాత్రికేయులతో సమావేశమై వారితో భోజనం చేస్తారని, మధ్యాహ్నం 3గంటలకు మేడిగడ్డ బ్యారేజీ నుంచి బయలుదేరి 3 గంటల 20 నిమిషాలకు అన్నారం బ్యారేజీ వద్ద చేరుకుంటారని అన్నారు. మధ్యాహ్నం 3.20 గంటల నుంచి 4.20 వరకు అన్నారం బ్యారేజీ పరిశీలిస్తారని అన్నారు. సాయంత్రం 4గంటల30 నిమిషాలకు అన్నారం బ్యారేజ్ నుంచి మంత్రుల బృందం హెలిక్యాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో హెలిపాడ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు ఉండాలని, పరిమితి గల వ్యక్తులకు మాత్రమే అనుమతించాలని సూచించారు. హైదరాబాద్ నుంచి మీడియా ప్రతినిధులు వస్తున్నారని, వారికోసం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని సచివాలయ మీడియా సెంటర్ వద్ద బస్సులు ఏర్పాటు చేసిందని, భూపాలపల్లిలో మీడియా మిత్రులు ఫ్రెష్ అప్, బ్రేక్ ఫాస్ట్ కోసం సింగరేణి గెస్ట్ హౌస్‌లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించి మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డీఓ నారాయణ, డీఎస్పి రామ్మోహన్‌రెడ్డి, ఈఈ తిరుపతి, కాటారం డిఎస్పి రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ రాణిభాయి, సీఐ కిరణ్ తాసిల్దార్ లక్ష్మిరాజయ్య, ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎస్ఐ రాజ్‌కుమార్, భవన్‌సేన పాల్గొన్నారు.



మేడారం వనదేవతల హుండీల లెక్కింపు

- మొత్తం ఆదాయం రూ.39,84,959

నవతెలంగాణ- తాడ్వాయి



మేడారం వనదేవతల హుండీల లెక్కింపు గురువారం దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ఎండోమెంట్ ఈవో రాజేంద్రం,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఎంఆర్ఐ) సునీల్ పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ మహబూబాద్ జిల్లా 160మంది సభ్యులు హుండీలను లెక్కించారు.సమ్మక్క వనదేవత ఆదాయం 23,45,970 రూపాయలు, సారలమ్మ వనదేవత ఆదాయం 14,55,925 రూపాయలు, గోవిందరాజు ఆదాయం 94,096 రూపాయలు, పగిడిద్దరాజు ఆదాయం 88,968 రూపాయలు, మేడారం మొత్తం ఆదాయం 39,84,959.00 రూపాయలు వచ్చిందని ఎండో మెంట్ ఈవో రాజేంద్రం ప్రకటించారు. ఆగస్టు నెల నుంచి నాలుగు నెలల మేడారం వనదేవతల పడిన ఆదాయం హుండీలను లెక్కించారు. స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో తాడ్వాయి సీఆర్పిఎఫ్, సివిల్ పోలీసుల పహార భారీ బందోబస్తు నడుమ హుండీలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ సునీల్ యాదవ్, పూజారులు సిద్దబోయిన అరుణ్, మునిందర్, సిద్దబోయిన స్వామి, జనార్ధన్, చంద రఘుపతి, కాక సారయ్య, కాక కిరణ్, పగిడిద్దరాజు పెనక రాజేశ్వరరావు, పెనక ప్రభాకర్ రావు, విందరాజు పూజారులు, ఎండోమెంట్ సూపర్డెంట్ క్రాంతి, జూనియర్ అసిస్టెంట్లు జగదీశ్వర్, రఘు, రాజేశ్వరరావు, బాలకష్ణ, రమాదేవి, కిషన్, వీరన్న, పూజారులు ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కలెక్టర్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ భవిష్ మిశ్రా అందించారు. 26 మందికి ఒక లక్ష 116 చొప్పున చెక్కులు రాగా వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం, ఎంపీపీ రజిత రవీందర్. వైస్ ఎంపీపీ అశోక్, సర్పంచులు తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, ఆగమ్మ, దేవేందర్ గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, ఎంపిటిసి శివశంకర్ గౌడ్, కో ఆప్షన్ చోటేమియా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పరిపాలన దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్

కాటారం మండలంలోని ఆరు గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తులు స్వీకరించారు. ఆరు గ్రామ పంచాయతీలు వీరాపూర్ బయ్యారం, మద్దులపల్లి, ప్రతాపగిరి, ధర్మసాగర్, ధన్వాడ గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చశారు. రెవెన్యూ డివిజన్ అధికారి, డాక్టర్ కె నారాయణ, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీఓ ఎం శంకర్ నాయక్, ఎంపీఓ ఆర్ ఉపేంద్రయ్య, డివిజనల్ ఇంజనీర్ రమేష్, తాసిల్దార్ నాగరాజు పాల్గొన్నారు

పనులను వెంటనే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -తాడ్వాయి

మంజూరు చేసిన పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ తో కలిసి గ్రామ సభ కు హాజరు అయ్యారు. విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా మాట్లాడుతూ బయ్యక్కపెట గ్రామానికి అభివద్ధి పనులు, 4 సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల విషయం లో విలేజ్



డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వెంటనే ఒక స్పష్టతకు రావాలని, శుక్రవారం వార్డు సభ్యులు, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి నివేదిక సమర్పించాలని కార్యదర్శి జ్ఞానేశ్వరీ కి ఆదేశించారు. అనంతరం మేడారం లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కొరకు స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఏ.ఈ, బయ్యక్క పేట గ్రామ ఉప సర్పంచ్ శకుంతల, గ్రామ విలేజ్ కమిటీ సభ్యులు, మేడారం సర్పంచ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు షురూ..

- ఉదయం నుంచే క్యూలో నిలబడ్డ ప్రజలు
- మొదటి రోజు 294 దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని కొండంపేటలో 14,దుబ్బపేటలో 43, మల్లంపల్లిలో 25, చిన్న తూండ్లలో 116, ఇప్పలపల్లిలో 42, అడ్వాలపల్లిలో 54, మొత్తం ఆరు గ్రామాల్లో 294 దరఖాస్తుల స్వీకరణ గురువారం ప్రజాపాలనలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు షురూ చేసినట్లు ఎంపిడిఓ నరహింహమూర్తి తెలిపారు. అయితే ఉదయం నుంచే జీపీల వద్ద ప్రజలు బారులు తీరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న ఆరు గ్యారంటీల పథకాలైన మహాలక్ష్మీ, రైతు భరోసా,గహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, ఆహార భద్రత పథకాలకు దరఖాస్తులు సమర్పించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలను మండల స్పెషల్ అధికారి అవినాష్, ఎంపిడిఓ, తహశీల్దార్ శ్రీనివాస్, కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

793 దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలో నర్సాపూర్ (పిఏ) వెంగళపూర్, దామెరవాయి, అంకంపల్లి గ్రామాలలో ప్రజాపాలన ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించారు. నాలుగు గ్రామపంచాయతీలో ప్రజాపాలన సదస్సులు కొనసాగ నున్నాయి. గ్రామ సభలు నిర్వహించడానికి అధికార బందాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణకు నర్సాపూర్ కు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, వెంగలాపూర్ కు మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, దామెరవాయికి స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, అంకంపల్లికి ఎంపీఓ శ్రీధర్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నర్సాపూర్ (పిఏ) గ్రామపంచాయతీలో 211 దరఖాస్తులు, వెంగలాపూర్ గ్రామపంచాయతీలో 252 దరఖాస్తులు, దామెరవాయి గ్రామపంచాయతీలో 204 దరఖాస్తులు, అంకంపల్లి గ్రామపంచాయతీలో 126 దరఖాస్తులు అభయహస్తం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం మొత్తం 793 దరఖాస్తులను స్వీకరించారు. అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేటి నుంచి జనవరి ఒకటో తేదీ మినహా 6వతేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.

పేదల ముఖాల్లో చిరునవ్వే మా ధ్యేయం : జడ్పీటిసి

నవతెలంగాణ-మహాముత్తారం



పేదల ముఖల్లో చిరునవ్వు కనిపించేలా అభివద్ధి, సంక్షేమ ఫలాలు వారికి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ లింగామల్ల శారదా దుర్గయ్య అన్నారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా వజినేపల్లి, మహబూబ్‌పల్లి, ప్రేమ్‌నగర్, సింగంపల్లి, రెడ్డిపల్లిలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు. తహసీల్దార్ శ్రీనివాస్, వజినే పల్లి, ప్రేమ్‌నగర్, సర్పంచులు, గోక స్వర్ణలత సదానందం, జాటోత్ రమ్య వంశిరాజ్, కనుకునూరు ఎంపీటీసీ తోలం వెంకటేష్, పోలరం సర్పంచ్ సరిత తిరుపతి, యూత్ నాయకులు రజాకర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మాదారం గిరిజన ఆశ్రమ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ -మహాముత్తారం

మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శివరాజం పిడి జితేందర్ నాయక్ గురువారం తెలిపారు. ఉమ్మడి వరంగల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో జోనల్ స్థాయి క్రీడలు ఏటూరు నాగారం ఐటిడిఏ పరిధిలో కొమురం భీమ్ మినీ స్టేడియంలో ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు జరిగాయి. క్రీడా కారులు జనవరి 4వ తేదీ నుండి ఆరో తేదీ వరకు భద్రాచలంలో జరగనున్న రాష్ట్రస్థా యి గిరిజన బాలబాలికల ఎంపిక క్రీడ ఉత్సవాల్లో పాల్గొంటారు. అండర్-14 విభాగంలో రాజేష్(చెస్), రాజు ఖో-ఖోలో, చరణ్ లాంగ్ జంప్ అథ్లెటిక్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు డిప్యూటీ వార్డెన్ జె. రమేష్, పిడి జితేందర్ నాయక్ రాజు, విశ్వనాథం, మహేష్, లింగన్న, మణికుమార్, రాధ పాల్గొన్నారు.

సత్తా చాటిన కర్లపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ట్రైబల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో కర్లపల్లి ఆశ్రమ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ట్రైబల్ విద్యార్థులకు అండర్-14,17 విభాగంలో గేమ్స్,స్పోర్ట్స్ 8 జోనులుగా విభజించి మొదట మెడారంలో నిర్వహించారు. అక్కడ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను 20.12.2023 నుండి 22.12.2023 వరకు జోన్‌స్థాయి క్రీడలు జంబోరి గ్రౌండ్ ఐటీడిఏ ఏటూరునాగారంలో నిర్వహించారు. ఈ క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులు భద్రాచలంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారు. సురేష్ అండర్-17 కబడ్డీలో, శివమణి క్యారమ్స్‌లో అండర్-14, విజయ్ క్యారమ్స్‌లో, శివసాయి వాలీబాల్ అండర్-17, బిజ్జు ఖోఖోలో అండర్-14 విభాగంలో ప్రతిభ కనబర్చారు. అలాగే జానీ ఆర్చరీ అండర్-17లో, అర్జున్ ఆర్చరీ అండర్-14 విభాగంలో, సిద్దార్థ వాలీబాల్ అండర్-14లో, శివ వాలీబాల్ లో ప్రతిభ కనపర్చారు. క్యారమ్స్‌లోప్రథమ స్థానంలో, వాలీబాల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తి. శ్రీనివాస్, వ్యాయమ ఉపాధ్యాయులు యాలం ఆదినారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలను అందజేస్తాం

- భూమాత పోర్టల్ తో రైతులకు న్యాయం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలను, ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం రేగొండ, గోరి కొత్తపల్లి పల్లి మండలాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల దరఖాస్తులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సంపూర్ణమైన పరిపాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కషి చేస్తుందని అన్నారు. రైతులు పండించే వరి పంటకు 500 బోనస్‌తో పాటు, రైతులకు కటింగ్ లేకుండా వరి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లకు తెలియజేశామని అన్నారు. ఎవరైనా రైతులను దోచుకోవడం ట్రాక్ సీట్ ద్వారా 40 కిలోల 700 గ్రాములు రైస్ మిల్లు పోతే వెంటనే దించుకొని గింజ కటింగ్ లేకుండా బిల్లు పెట్టి వెంటనే ఇచ్చేలా చొరవ తీసుకుంటామని అన్నారు. ఏమైనా లోపాలు తలెత్తితే చర్యలు ఉంటాయని అన్నారు. ఎంపీపీ లక్ష్మి రవి జెడ్పిటిసి విజయ ముత్యం, రేగొండ స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపీడీవో సురేందర్‌గౌడ్, తాసిల్దార్లు సత్య నారాయణ స్వామి, రవికుమార్, సర్పంచులు సూదనబోయిన రజిత, ఏడునూతుల నిశిధర్ రెడ్డి





ఎంపీటీసీ దుగ్యాల సునీత రాజేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు కిష్టయ్య, మేకల బిక్షపతి, వీరేందర్, పట్టేమ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుంది

చిట్యాల : ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం ముందు అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం అమలు చేసిందని తెలిపారు. ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గ్యారంటీ హామీల దరఖాస్తులను ఆయా గ్రామ పంచాయతీలలో స్వీకరించడం జరుగుతుందన్నారు. జెడ్పీ సీఈవో విజయలక్ష్మి ఎంపీపీ దావు వినోదా, జడ్పీటీసీ గొర్రె సాగర్ తహసీల్దార్ సుమన్, ఎంపీడీఓ రామయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కామెడీ రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ పూర్ణచంద్రరావు ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మహిళ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యం, అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, నాయకులు ముకిరాల మధువంశీకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజాపాలన అభ్యాసం 6 గ్యారంటీల వెంగలాపూర్ గ్రామపంచాయతీలోని దరఖాస్తు కేంద్రాన్ని గురువారం అకస్మాత్తుగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. 6 గ్యారంటీల దరఖాస్తుల సమర్పణపై ఆందోళన వద్దు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. గురువారం నుండి జనవరి 6 వరకు వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. (డిసెంబర్ 31,జనవరి 1 సెలవు రోజులు మినహా) అభయహస్తం 6 గ్యారంటీల కొరకు కుటుంబం నుండి ఒకే దంఖాస్తూ మాత్రమే సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గడప



గడప కు వెళ్లి దరఖాస్తు ఫారాల, అందజేయడం జరుగుతుందని, గ్రామాల్లో ఏర్పాటుచేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి రసీదు పొందాలన్నారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలి అనే నిబంధన లేదు, ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు రశీదు, దరఖాస్తు నంబర్ భద్రపరచుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గ్రామాలలో లేని వారికోసం ప్రతి నాగులు నెలలకు ఒకసారి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నిరక్షరాస్యలకు అధికారులే దరఖాస్తు ఫారం నింపాలని, రేషన్ కార్డులు లేనివారి కోసం ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఎంహెచ్ఓ అప్పయ్య విద్యుత్ శాఖ డీఈ పులుసం నాగేశ్వరరావు, సర్పంచ్ గడ్డం అరుణ, కార్యదర్శి నర్మద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాతృత్వం ఓ వరం.. దత్తత అందుకు మరోమార్గం

- అక్రమ దత్తత చట్టరీత్యా నేరం
- జిల్లా సంక్షేమాధికారి ఈపి ప్రేమలత

నవతెలంగాణ - ములుగు

మాతత్వం ఓ వరం, దత్తత అందుకు మరో మార్గం, చట్టబద్ధమైన దత్తత ద్వారా తీసుకున్న పిల్లలు కన్న పిల్లలేనని, అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని జిల్లా సంక్షేమాధికారి ఈపి ప్రేమలత తెలిపారు. జిల్లా కేంద్రం లోని బాల రక్షా భవన్ లోని సమావేశమందిరంలో గురువారం దత్తత, నూతన మార్గ దర్శకాలు, దత్తత ప్రక్రియపై దత్తత కోరు తల్లి తండ్రులు, దత్తత తీసుకున్న తల్లితండ్రు, బాలల పరిరక్షణలో పని చేస్తున్న వివిధ విభాగాల సిబ్బందితో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి



ఈపి ప్రేమలత మాట్లాడుతూ మాతత్వం ఓ వరం, దత్తత అందుకు మరోమార్గం అని అన్నారు. చట్టబద్ధమైన దత్తత ద్వారా తీసుకున్న పిల్లలు కన్న పిల్లలే అని, వారిని ఆ విధంగానే చూడాలని సూచించారు. దత్తత ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ ద్వారానే పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దత్తత ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మా శాఖ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగము సిబ్బంది ఎల్ల వేళలా అందుబాటులో ఉంటారని వారి సేవలను వినియోగించుకోవాలని దత్తత తీసుకోబోవు తల్లితండ్రులకు సూచించారు. దత్తత తీసుకున్న పిల్లలను తమ కన్న బిడ్డల్లానే చూసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్ మాట్లాడుతూ దత్తత, నూతన దత్తత మార్గదర్శకాలు, దత్తత ప్రక్రియ లో వచ్చిన మార్పులు తదితర విషయాలను వివరించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పరిరక్షణ అధికారి ఎస్ హరికష్ణ ఆధ్వర్యంలో దత్తత కొరకు అప్లై చేసుకున్న తల్లితండ్రులకు వారి సీనియారిటీ ఆన్లైన్‌లో పరిశీలించి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తత కోరు తల్లిదండ్రులు, దత్తత తీసుకున్న తల్లితండ్రులు, పరిరక్షణ అధికారి కష్ణవేణి, హరికష్ణ, బలసదనం సూపరింటెండెంట్ సుమతి, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము, బాలసదనం, సఖి హబ్‌ల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజుకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి నియోజకవర్గంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం సమస్యలతో సతమతమవుతుందన్నారు. ప్రధానంగా సంక్షేమ వసతి గహాలు గురుకులాలు కేజీబీవీలు లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం మేస్ చార్జీలు పెంచ



మని ప్రకటించిన అవి అమలు కాలేదు అన్నారు. గత సంవత్సర కాలం నుంచి హాస్టల్స్ లో మెస్ బిల్లులు కూడా ప్రింటింగ్‌లో ఉన్నాయన్నారు. గత నాలుగేళ్ల నుండి సుమారుగా 7.792 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని ఆరోపించారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఊసే లేదు అన్నారు కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అద్దె భవనాలల్లో నడుస్తున్న గురుకురాలు కేజీబీవీలు సంక్షేమ వసతి గహాలకు సొంత భవనాలు నిర్మించాలి గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న హాస్టల్స్ మెస్ బిల్లులు కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలి దుప్పట్లు, యూనిఫార్మ్ ట్రంక్ పెట్టెలు ప్లేట్లు గ్లాసులు అందించాలన్నారు. బాత్రూమ్స్ మరుగుదొడ్ల కరెంటు ఇతర సమస్యలు మరమ్మతులు చేసి తక్షణమే పూర్తి పూర్తి చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా విద్యార్థులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ హాస్టల్ కమిటీ సభ్యులు కమల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటిడిఏ

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మండలంలోని రొయ్యూర్ ఇప్పలగడ్డ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం టీచర్లు, విద్యార్థుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. అలాగే ఎలాంటి పోషకాహారం అందిస్తున్నారని, ఏమైనా సరుకులు నిండుకున్నాయా అని ఆరా తీశారు. క్రమం తప్పకుండా పోషణ అందిస్తున్నారా లేదా అని లబ్దిదారులను వాకాబు చేశారు.

నేడు మండలంలో మంత్రి దుద్దిళ్ల పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

మేడిగడ్డ బ్యారేజీని నేడు మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, ఐటీశాఖ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సందర్శించనున్నారు. అనంతరం మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరగనున్న ప్రజా పాలన కార్యక్రమంనకు హాజరు అవుతారని ఎంపీడీవోరవీంద్రనాథ్ తెలిపారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన ముగిసిన తరువాత మహాదేవపూర్ మడలంలో విజయోత్సవ ర్యాలీ లో పాల్గొంటారు. సాయంత్రం 6:00గంటలకు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్ మైనార్టీ సెల్ మహిళా మండలి అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహాముత్తారం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మతి చెందిన ఘటన బోర్ల గూడెం లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సుధాకర్ దాసరి తెలిపిన వివరాల ప్రకారం మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన ముక్లోత్ సమ్మయ్య నాయక్ (55) పెగడపల్లి గ్రామంలో జరిగిన ఓఫంక్షన్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో బోర్లగూడెం గ్రామ శివారులోని ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద తన టీవీఎస్ ఎక్సెల్ అదుపుతప్పి పక్కన ఉన్న కల్వర్టును ఢీకొట్టగా తలకు, కాలికి గాయాలై మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణంలోని ప్రగతి కాలనీలో మేకల భాగ్యలక్ష్మి ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి బియ్యం, కిరాణం సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురైన యువకుడు మృతి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడిఏ

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రం సమీపంలోని ప్రధాన 163 జాతీయ రహదారిపై రోడ్డు డివైడర్‌కు తగిలి గాయపడి ఏటూరునాగారం గ్రామానికి చెందిన మల్యాల అనిల్‌కుమార్(27) గురువారం మృతిచెందాడు. ఏటూరునాగారం మండలంలోని రొయ్యూర్‌కు చెందిన కరీం, మండల కేంద్రానికి చెందిన మల్యాల అనిల్‌కుమార్‌లు కలిసి వరంగల్‌కు పలు పనుల నిమిత్తం వెళ్లారు. పనులు ముగించుకొని ఏటూరునాగారం వస్తుండగా మల్లంపల్లి వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను తగలడంతో అనిల్ తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. ఈమేరకు వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మల్యాల నాగయ్య సమ్మక్కల పెద్ద కుమారుడు అయిన అనిల్ ఆదార్ సెంటర్‌ను నడుపుకుంటు కుటుంబానికి ఆసరగా నిలిచాడు. మరో నెలలో ప్రేమ వివాహం కూడా చేసుకునేందుకు సిద్ధపడగగా ఇంతలోనే అనంతలోకాలకు పోవడంతో ఆ కుటుంబాన్ని కలిచివేసింది. తండ్రి సెలూన్ షాపు, తల్లి కూలి పనులు, సోదరుడు చదువుకుంటుండగా ఆ కుటుంబానికి ఆసరగా నిలిచిన వ్యక్తిని మత్యువు కబలించింది.



చిరంజీవి కుటుంబానికి అశోక్ పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన గుర్రం చిరంజీవి మాతమూర్తి ఇటీవల మరణించగా గురువారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు చల్వాయి గ్రామ నివాసి అయిన పైడాకుల అశోక్ చిరంజీవి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. పరామర్శించిన వారిలో కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, ప్రభాకర్, వికాస్ రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మహాముత్తారం

ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం 29 మహ ముత్తారం మండల పరిధిలోని ముత్తారం,నల్లగుంట మీనాజీపేట, బోర్లగూడెం , ములుగుపల్లి, యామన్ పల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం అవుతుందని స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తెలిపారు.

ప్రజా పాలన ప్రారంభం

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ మొదటి రోజు గురువారం నాడు పలు పంచాయతీలను ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాలరావు, ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎఎస్పీ, సాకేత్ సందర్శించారు. గ్రామస్తుల నుండి విశేష స్పందనతో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై వెంకటేశ్వర్లు, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ శ్రీ చైతన్య కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లాలోని భీమరంలో ఉన్నటువంటి తెలంగాణ శ్రీ చైతన్య కళాశాల గుర్తింపు తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గురువారం యూఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి హైదరాబాదులో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుంచి అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ జిల్లా విద్యాధికారులు యజమానులకు తొత్తుగా వ్యవహరించడం వలన ఇలాంటి ఘటన జరుగుతున్నాయని మండిపడ్డారు. అధికారులు యజమానులు కుమ్మక్కై విద్యార్థులు తల్లిదండ్రులను మోసగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కళాశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.

తప్పు జరిగినప్పటికీ కాలేజీ గుర్తింపు రద్దు చేయకుండా కాలక్షేపం చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ గణేష్ వంశీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఏఐటీయూసీని గెలిపించిన కార్మికులకు జేజేలు

నవతెలంగాణ-హన్మకొండ

బుధవారం ఆరు జిల్లాలలోని 11 కేంద్రాలలో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటియుసి సంఘానికి ఓటు వేసి గెలిపించిన కార్మికులకు ఉద్యోగులకు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విప్లవ జేజేలు తెలిపారు. గత రెండేళ్లుగా సర్కారు సంఘం కుట్రలతో వాయిదా పడుతూ ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో నిర్వహించిన ఎన్నికలలో ఏఐటియుసి రాష్ట్రస్థాయి గుర్తింపు సంఘంగా విజయకేతనం ఎగరేయడం సింగరేణి కార్మికోద్యమ చరిత్రలో మైలురాయి వంటిదన్నారు. పాలక పార్టీలకు అనుబంధంగా ఉన్న సంఘాలు మద్యాన్ని ఏరులుగా పారించి, నోట్ల పంపిణీతోపాటు అనేక రకాల ప్రలోభాలకు గురిచేసినప్పటికీ ఎంతో చైతన్యవంతమైన సింగరేణి కార్మికవర్గం తమ ఓటు ఆయుధంతో కార్మిక ద్రోహులకు గుణపాఠం చెప్పిందన్నారు. సింగరేణి పరిరక్షణ, కార్మిక హక్కుల ప్రయోజనాల సాధన కోసం అమరవీరులందించిన స్ఫూర్తితో నిరంతరం కృషి చేస్తున్న ఏఐటీయూసీ అనుబంధ సంస్థ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు ఓటు వేసి గెలిపించిన కార్మికులకు, విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు వెంకట్రాములు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు















నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ.. ఒక సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ. డిసెంబర్ 28, 1885వ సంవత్సరంలో ఆవిర్భవించిన భారత జాతీయ కాంగ్రెస్ 1885 డిసెంబర్ 28 న అఖిల భారత కాంగ్రెస్ పార్టీని మాజీ బ్రిటీష్ అధికారి ఏఓ హ్యూమ్ స్థాపించారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ అని దేశ ప్రజలు ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మనుగడ ఉంటుంది.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, పోతుల శ్రీమాన్, మాజీ కార్పోరేటర్లు నసీం జాహన్, టిపిసిసి కార్యదర్శి బిన్నీ లక్ష్మన్,, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ హయాంలోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంస్కరణలు చేపట్టారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో అధికారం చేపట్టగానే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిందని, అతి త్వరలో 5 పథకాల అమలు కోసం గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకోడపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, మామిడిపల్లి సాంబయ్య, నాగేశ్వరరావు, హైదర్, రఫీ, చింతల రవిపాల్, రాజు, మార్కండేయ, రజనీకాంత్, రాజేందర్, కట్టయ్య, జంగారెడ్డి, కుమారస్వామి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సదర్భంగా ఐఎన్టియిసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు దోపిడికి గురైన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక స్వతంత్రాన్ని తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడంతో ఇందిరమ్మ రాజ్యం మళ్లీ చూడబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లనుందని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురానున్నట్లు వరద రాజేశ్వరరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, భూక్య సరిత, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఎల్లగౌడ్, పట్టణ అధ్యక్షుడు చిదురాలకుమారస్వామి, ఎండి అఫ్సర్, కొండేటి బాలకష్ణ, జన్ను బిక్షపతి, వడ్లకొండ శ్రీనివాస్, దోమ్మటి మల్లికార్జున్, బంగారు సదానందం, రవి, రాంబాబు, బెజ్జం పాపారావు, గుడివెన శ్రీనివాస్, ఎర్ర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

నల్లబెల్లి : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఉపాధ్యక్షుడు కొమురి రెడ్డి, చరణ్ సింగ్, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ జిల్లా మునేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్, శ్రీనివాస్, కష్ణ, రాజు, తదితర మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అన్నారు. గురువారం 20వ డివిజన్ పరిధిలోని బి ఎన్ రావు కమిటీ హాల్ లో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని, ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కుసుమ సతీష్, విక్రమ్, ప్రియాంక, రాధిక, శ్రీలత, రేణుక, కవిత, సునీత, మణెమ్మ, రవళి, అశోక్, బాలరాజు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

పైడిపల్లిలో దరఖాస్తుల స్వీకరణ..

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. డివిజన్ పరిధిలోని పైడిపల్లి, ఆరేపల్లి, కొత్తపేట, ఆర్ఎస్ఆర్ నగర్ తో పాటు పలు కాలనీలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరై రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, గహ జ్యోతి, చేయూత పథకాలకు భారీ సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్, మాజీ సర్పంచి జన్ను అభిషేకం నాయకులు సుధాకర్, చంద్రయ్య, సంపత్, ఐలయ్య జెసన్, యుగేందర్, ఎల్లయ్య రాము, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : గురువారం గర్మిళ్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలబోయిన రాజు ఆధ్వర్యంలో ఉదయం138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ, మాజీ ఎంపీటీసీ, వార్డ్ మెంబర్, యుపిఎస్ స్కూల్ చైర్మన్, నందనం సొసైటీ డైరెక్టర్, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్, ఎస్సీ, బీసీ,మైనారిటీ సెల్ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది.

చెన్నారావుపేట : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పక్షపాతం లేకుండా సంక్షేమ పథకాలు ను అందిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అక్కల్చెడు గ్రామంలో అభయ హస్తం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అభయ హస్తం దరఖాస్తు ఫారం ఎక్కడ కూడా మీసేవ కేంద్రాలలో జిరాక్స్ సెంటర్లలో కొనకుండా ప్రభుత్వమే ధరకాస్తు ఫామ్ లను అందిస్తుంది అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, ఎంపీపీ బాదవత విజేందర్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులి చేరు రాజేందర్, సర్పంచ్ తూటి పవన్ రమేష్, ఉపసర్పంచ్ వీరన్న. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని మనుగొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు కొమ్ము శ్రీకాంత్, అల్లం మర్రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కందికొండ రాజకుమార్, మాజీ సర్పంచ్ చాపర్తి కనకయ్య, క్రాంతి కుమార్, రాజకుమార్, కొమ్ము మల్ల స్వామి, కమలాకర్, సురేష్, పవన్, ఉదయ్, ఓదెల రాజు, గుండ సూరమ్మ కొమ్ము సబిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరులో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కాంగ్రెస్ శ్రేణులు జెండా ఆవిష్కరణ చేసి గురువారం ఘనంగా నిర్వహించారు. వేలేరు కాంగ్రెస్ అధ్యక్షులు జుర్రు సంపత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు తెలంగాణలో 6 గ్యారంటీల అమలు ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు కత్తి సంపత్, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మురావత్ లక్ష్మణ్ నాయక్, ఉమ్మడి ధర్మసాగర్ మండల మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, జోడుముంతల సంపత్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పర్వతగిరి : కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగరేసిన అనంతరం జాటోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు, అందరికీ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని, ఆనాటి నుంచి దేశ సమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, జిల్లా పార్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, నాయకులు సునీల్ రావు, మేడగాని యాకయ్య, కందికట్ల అనిల్, పుల్లూరి దిలీప్, బండి సతీష్, ముద్రకోల ప్రసాద్, జూలపల్లి మనోజ్ రావు, నరేడ్ల సంతోష్, భోనగిరి దుర్గేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమ్లా నాయక్‌ను ఘనంగా సన్మానించారు.

సంగెం : మండల కేంద్రంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను అమలుకు శ్రీకారం చుట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ప్రజా పాలన పేరుతో ప్రజల వద్దకి ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలోమండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేట్టిపల్లి రమేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆగపాటి రాజు,కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు,పిఎసిఎస్ డైరెక్టర్ జనగాం రమేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలియా,శ్రీకర్,రామకష్ణ,జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,పులి సాంబయ్యగౌడ్, కొట్టం సంపత్,ఎండి పాషా, పోలబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ ఎస్సై జానీపాషాను అభినందించిన వరంగల్ సీపీ

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ ఎస్సైషేక్ జానీపాషను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్‌ఝూ అభినందించి ప్రశంసించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ నెక్కొండ మండలంలో సమర్థతవంతంగా విధులు నిర్వర్తించినందుకు గాను నెక్కొండ ఎస్సైని పోలీసు అధికారులు ఎంపిక చేసి ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రంను పోలీస్ కమీషనర్ అంబర్‌కిశోర్‌ఝూ ఎస్సైకి అందించి అభినందించారు. మండంలో పోలీస్‌శాఖ సమర్థవంతంగా ఎన్నికల విధులకు నిర్వర్తించేలా ప్రణాళికతో ముందుకు సాగ డంతో ఎస్సైని సీపీ అభినందించనట్లు పోలీస్‌శాఖ వర్గాలు తెలిపాయి. ప్రశంసాపత్రం అందుకున్న ఎస్సైని నెక్కొండ సీఐ హతిరామ్, పోలీస్‌అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు చెప్పారు.

ఇందిరమ్మ పాలనతో ఇంటింటా అభివృద్ధి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా విజయంతో కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం నెలకొల్పుతూ ప్రభుత్వం ప్రజాసంక్షేమానికే పెద్దపీట వేస్తూ ఇంటింటా అభివృద్ధికై పాటుపడుతుందని పీసీసీ సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. నెక్కొండలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకల్లో పీసీసీ సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పాల్గొని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండావిష్కరణ చేసి వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో ఇందిరమ్మ పాలనకై ప్రజా పాలనతో ఊరురా గ్రామసభలు పెట్టి ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు నాందిపలుకుతోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారంధ్యంలో ప్రతిఇంటికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు చేర్చుతామన్నారు.

కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, సీనియర్ నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, సింగం ప్రశాంత్,రామారపు శిరీషరాము,పొలిశెట్టి భానుప్రకాష్, చెన్నకేశవులు, సాయిక్రిష్ణ, మహిపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, శ్రీకాంత్, సాంబయ్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, నరేష్, చిన్నా, అశోక్,వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ జెండాలను ఆవిష్కరించి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో యువతకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు హనుమకొండ జిల్లా డీఆర్‌డీఏ పీడీ ఆకవరం శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. జనవరి 1 నుంచి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈజీఎంఎం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజనలో భాగంగా గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ ,ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషను హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన లో భాగంగా ఉచిత శిక్షణ, అనతరం ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంగ్లీష్ వర్క్ రీడ్నెస్, కంప్యూటర్ ట్రైనింగ్ ప్రోగ్రాం 90 రోజులు శిక్షణలో ఉచిత భోజనం, వసతి, యునీఫారమ్స్, బూట్లు, స్టడీ మెటీరియల్ ఇవ్వబడును అన్నారు. పదవ తరగతి పాసై ఉండాలని, 19 ఏళ్ల నుండి 26 ఏళ్లలోపు ఉండాలన్నారు.

టిటిడిసి, హసన్ పర్తి , తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన, పదవ తరగతి మార్కుల పత్రం, రేషన్ కార్డ్, కులధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ పత్రాలు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పొదుపు సంఘాల వివరాలతో హాజరు కావాలని కోరారు. పైన తెలిపిన శిక్షణకు గాను అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటుగా సంబంధిత దవీకరణ పత్రాలతో జనవరి1 సోమవారం ఉదయం 10:30 గం.లకు దరఖాస్తు చేసుకోగలరు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్: 9908286479, 9440116256 , 8801525396ను సంప్రదించలన్నారు.

జయగిరిలో కొత్త గాంధీ విగ్రహం ఏర్పాటు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని జయగిరి పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం కొత్త గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గతంలో గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో గ్రామంలో కలకలం చోటు చేసుకుంది. దీంతో స్థానిక ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి గాంధీ విగ్రహం ధ్వంసంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తును వేగవంతం చేసి గ్రామంలో కొత్త గాంధీ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన గాంధీ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకొని సత్వరమే నెలకొల్పడం పట్ల గ్రామస్తులు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా శ్రేయస్సు పురోగతి కోసం పాటుపడేది కాంగ్రెస్సే

నవతెలంగాణ-పరకాల



దేశంలో, రాష్ట్రంలో సమాజ శ్రేయస్సు, ప్రజా శ్రేయస్ పురోగతి కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాక జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రమిచ్చిన, జనం మెచ్చిన పార్టీ కాంగ్రెస్ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఉంటుందని అన్నారు .ప్రజలకు సుపరిపాలన అందించడంలో ప్రజా ప్రభుత్వం భాగస్వామ్యమైందన్నారు. సత్యం ,అహింస పోరాట మార్గాన్ని పెంచుకొని ప్రజల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. నెహ్రూ గాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు దేశ సమగ్రతకు ,దేశ అభివద్ధి ధ్యేయంగా సర్వ మతాల ఐక్యత కోసం పాటుపడే చరిత్ర కాంగ్రెస్ అని అన్నారు.

139 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ప్రతి ఒక్కరూ ఐక్యతతో ప్రజా సేవే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు ప్రజల పట్ల మన్ననలను పొందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన 6 గ్యారంటీ స్కీములు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని సర్పంచ్ చిర్ర సుమలత విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మడిపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం ప్రజాపాలన 6 గ్యారంటీ స్కీముల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దారు చల్ల ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి అడ్లూరిఅనురాధ, ఏపీవో విజయలక్ష్మీ, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, పీఏసీఎస్ హసన్‌పర్తి చైర్మెన్ బిల్ల ఉదయ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రజాపాలన 6 గ్యారంటీ స్కీముల దరఖాస్తు ఫారాలను అందజేసి స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, ఉపసర్పంచ్ రంజిత్‌కుమార్, వీఆర్ఏ చుంచు శ్రీనివాస్, రికార్డు అసిస్టెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట-ఆత్మకూర్ రోడ్డు విస్తరణ పనులలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటిస్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్తులు వలపదాసు వెంకటరమణ, పరిమళ్ళ కుమారస్వామి, బాసని వెంకటపతి, అనుకారి శివాజీ, భోగి రాజయ్య, రచ్చ సదానందం, సామల బిక్షపతి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతి పత్రం సమర్పించారు. పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలో సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న5 గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ అందించిఆదుకోవాలని ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు సిపిఐ నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్ మెమోరాండం సమర్పించారు.

బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-కమలాపూర్

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర పథకాలను, బ్యాంకింగ్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందచేయాలని ఉద్దేశంతో కేంద్ర ఐటీమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేకమైన విభాగం సిఎస్ సి అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ దేవరకొండ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని కన్నూరులో పీఎంఈజీపి ద్వారా 100 మోడల్ సిఎస్సి ఐసిటి కేంద్రాలను స్థాపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ప్రభుదాస్, ఎస్‌పీ ఇంఛార్జి బేతో జు హరికృష్ణకుమార్, సీఎస్‌పీజీఎం పసుల పవన్‌లు పాల్గొన్నారు.

డాక్టర్ దామోదర్‌కు ఉత్తమ సాహితిసేవ పురస్కారం

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధిఎల్లాపూర్‌కు చెందిన డాక్టర్ శ్రీమంతుల దామోదర్‌కు ఉత్తమ సాహితిసేవా పురస్కారం లభించింది. గురువారం హైదరా బాద్ కు చెందిన ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు గురువారం శ్రీత్యాగరాజు గాన సభలో డాక్టర్ శ్రీమంతుల దామోదర్‌కు ఉత్తమ సాహితిసేవా పురస్కారాన్ని అం దించినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు ఇందిరా, ప్రధాన కార్యదర్శి అలూరు విల్సన్ తెలి పారు. ప్రముఖ సినీనటులు, నిర్మాతలు పసునూరి శ్రీనివాసులు, డాక్టర్ గౌతం రాజుల చేతుల మీదుగా ఈ అవార్డును డాక్టర్ దామోదర్ అందుకున్నారు.

ఈ సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, సిబ్బంది డాక్టర్ శ్రీమంతుల దామోదర్‌కు అభినందనలు తెలియజేశారు.

ఇప్లాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో ఇప్లాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఇంప్లాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ మాట్లాడుతూ గొర్రెకుంటకు చెందిన గుడిపాకదాస్ ప్రేమ్ కుమార్ ఇటీవల మరణించగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గొర్రెకుంట అధ్యక్షుడు లవ్ రాజ్ నాయకులు నవీన్, విజయ్, ఇమాన్యుయల్, సుధాకర్, ప్రవీణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రతి ఒక్కరు సంయమనం పాటించి శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఎ.బారీ అన్నారు. మండలంలోని మడిపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన 6 గ్యారంటీ స్కీముల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని డీసీపీ సీఐ తుమ్మగోపితో కలిసి పరిశీలించారు. కేంద్రానికి వచ్చే ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు క్యూలైన్ ద్వారా తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సహకరిస్తే ప్రజాపాలన దరఖాస్తుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు చల్ల ప్రసాద్, ఎంపీఓ రవిబాబు, ఏపీఓ విజయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి శివ, పోలీసు సిబ్బంది మల్లికార్జున్, సుజాత, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌లో అధ్యాపకుల గిట్ హబ్ కోడ్ స్పేస్ శిక్షణ సదస్సు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ గార్గ్ అధ్యక్షతన అధ్యాపకుల గిట్ హబ్ కోడ్ స్పేస్ శిక్షణా సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా 'గిట్ హబ్ కోడ్‌స్పేస్' అంశంపై అధ్యాపకుల రెండు రోజుల వర్క్ షాప్ కార్యక్రమానికి వక్త ఐటీ రంగానికి చెందిన శిక్షకురాలు జిజ్ఞాస దలాల్ ముఖ్య అతిథిగా హాజరై సదస్సునుద్దేశించి ప్రసంగించారు. ఎస్సార్ ఉపకులపతి డాక్టర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ అధ్యాపకులకు శిక్షణా సదస్సుప్రాముఖ్య వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్య్రమంలో డాక్టర్ సురేష్, అసిస్టంట్ ప్రొఫెసర్ నీలిమాసురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-గార్ల:

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి ప్రజల వద్దకే పాలన చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మిసర్పంచ్ బాధవత్ రాందాస్, ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్ లు అన్నారు. మండల పరిధిలోని సత్యనారాయణ పురం గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలను రెండు పథకాలను ఇప్పటికే అమలు చేస్తుందని పేర్కొన్నారు. మిగిలిన నాలుగు పథకాలను అమలు చేయడం కోసం అర్హులైన వారందరి నుంటి గ్రామ సభలు నిర్వహించి అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తారని గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వని లబ్దిదారులు జనవరి 6వ తేదీ వరకు అధికారుల కు దరఖాస్తులు అంద జేయ వచ్చని తెలిపారు. ఈ గ్రామ సభలలో అధికారులు రవీందర్, స్వాతి బిందు, సర్పంచ్ నూనావత్ జ్యోతి, భూక్య భారతీ, బానోత్ ఉషా, సర్పంచ్ ఎంపిటిసి ధనియాకుల రాజాకుమారి, అధికారులు కిషన్, లలితా, మంగిలాల్, ప్రశాంత్, పాలక వర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నెల్లికుదురు ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ పర్వతం రాజేష్, ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్‌లు తెలిపారు మండల కేంద్రంలోని తొర్రూరు కేసముద్రం నెల్లికుదురు క్రాస్ రోడ్ వద్ద స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు బిక్కు, నాయక్, మదన్ లాల, బాలాజీ నాయక్, రాజునాయక్, స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ యజమాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ పురుషులు ఇరువురు సమానమే: డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆడపిల్లల లోటు సమాజానికి చేటని సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమేనని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంబరీష అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అంబరీష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబరీష మాట్లాడుతూ,, స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని, నిజానికి పురుషుడు కంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదనిన్నారు ఈనాడు అన్ని రంగాలలో స్త్రీ పురుషులతో పోటీ పడుతున్నారని, కానీ ఆడ శిశువు పట్ల అనాధారణ ఇంకా తగ్గలేదన్నారు, పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గర్భస్రావం చట్టరీత్యా నేరమని, గర్భస్థ పిండ పరీక్ష ప్రక్రియ, (నియంత్రణ మరియు దురుప యోగ నివారణ)చట్టం 1994 ఏర్పాటు చేయడం జరిగిందని, అన్నా అల్ట్రా సౌండ్ స్కానింగ్ శాలలు ఇమేజింగ్ సెంటర్లు ఆసుపత్రులు ప్రత్యక్షంగా పరోక్షంగా గాని, ఆడ మగ అని చెప్పినచో, చట్టరీత్యా మూడు సంవత్సరాల కు జైలు శిక్ష, 10 వేల జరిమానా, విధించబడుతుందని తెలిపారు. రెండోసారి కూడా తప్పు చేసినచో ఐదు సంవత్సరాల జైలు శిక్ష మరియు 50 వేల రూపాయలు జరిమానా విధించబడునని పేర్కొనడం జరిగింది. స్త్రీ వివక్షత వల్ల మరియు లింగ ఎంపిక వల్ల గర్భస్రావాలు చేయించుకున్న అందువల్ల స్త్రీ జనాభా తగ్గిపోతుందని ఈ దురాచార నిర్మూలనకై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నర్మద, డాక్టర్ బాలు నాయక్, ఎన్జీవో ప్రతినిధి వెంకటేష్, సిడిపిఓ, హెల్త్ ఎడ్యుకేటర్, మహేందర్ రెడ్డి, కె.వి రాజు, పురుషోత్తం, , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డాక్టర్ శ్రవణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అద్దె బస్సుల ఓనర్లను ఆదుకోవాలని వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన చెయ్యి ఎత్తిన చోటు బస్సు ఆపిన క్రమంలో కెపాసిటీకి మించి బస్సులో ప్రయాణికులు ఎక్కడ వలన అధిక లోడు భారంతో కేఎంపిఎల్ కోల్పోతున్నామని అద్దె బస్సుల ఓనర్స్ అసోసియేషన్ వరంగల్ రీజియన్ అధ్యక్షులు మారిపల్లి రామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజర్ పరిమళకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హైయర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపురెడ్డి వెంకటరెడ్డి, సభ్యులు సుధాకర్, హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బలోపేతానికి కృషి చేస్తా

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని ఎలక్ట్రికల్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మరిపెడ మండల ప్రయివేట్ ఎలక్ట్రీషన్ యూనియన్ నూతన అధ్యక్షుడు బయ్య రవి అన్నారు. గురువారం మరిపెడ మండలం ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షుడుగా బయ్య రవి, ఉపాధ్యక్షుడిగా శ్యాంసుందర్‌లను ఎన్నుకున్నారు. అధ్యక్షునితో పాటు ఏడుగురిని నూతన కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బేతమల్ల శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు శంకర్ జాయింట్ సెక్రటరీగా ఉల్లోజు సుధాకర్, కోశాధికారిగా భాషిపంగు నాగరాజు, రైటర్‌గా ఆంగోతు రవికుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా బల్ల సతీష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎన్నికలకు ప్రోత్సహించిన ప్రతి ఒక్క సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు

పేదలకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి బ్రిడ్జి కింద ఉన్న పేదలకు గురువారం ఏటిగడ్డ తండాకు చెందిన బానోత్ శ్రీరామ్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు దినసరి కూలీలుగా రోజువారి కూలీలుగా నిత్య జీవనంలో అనేక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి బట్టలు పంపిణీ చేశారు పిల్లలు వద్దులు మహిళలకు బట్టలు పంపిణీ చేశారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక

నవతెలంగాణ-గంగారం

గంగారం మండల కేంద్రంలోగిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో నీ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం యాకలక్ష్మి పిడి నాగేశ్వరరావు తెలియజేశారు ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల జోనల్ స్థాయి క్రీడలు ఏటూరు నాగారం ఐ టి డి ఏ పరిధిలోని కొమరం భీమ్ మినీ స్టేడియంలో ఈనెల 20,21,22, జరుగునని రాష్ట్ర స్థాయి క్రీడలు జనవరి 4వ తేదీ నుండీ తర్వాత ఏది వరకు భద్రాచలం లొ జరుగు రాష్ట్రస్థాయి బాల బాలికల పాల్గొంటారని కోకో విభాగంలో ఈ సం సుస్మిత, సోలం రేష్మ, జేజరి ఐశ్వర్య, కుంజ ప్రవళిక, కబడ్డీ విభాగంలో బి రాధిక, 100 మీటర్ల రన్నింగ్ లో ఈసం సుస్మిత ఎంపికైనట్లు తెలియజేశారు.

పాఠశాలలో మెరుగైన పద్ధతులలో విద్యాబోధన జరగాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్‌త

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన పద్ధతులలో విద్యాబోధన జరగాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేందుకు ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అట్టి కార్యక్రమాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి మంచి ఉన్నత ఫలితాలను వచ్చేలా ఉపాధ్యాయులు కషి చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్లు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వినోద కార్యక్రమంలో క్యాంప్ ఫైర్ నిర్వహణ

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ లో గురువారం క్యాంప్ ఫైర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, చైర్మన్ నిలకుర్తి.మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో క్రీడలు ముగిసిన సందర్భంగా రాకింగ్, డీజే, మ్యూజిక్ ఏర్పాటుచేసి ఉత్సాహంగా నిర్వహించారని, పిల్లలు, ఉపాధ్యాయులు తమ ప్రతిభ చాటారని, రెండు, మూడు గంటలపాటు విద్యార్థుల నత్య ప్రదర్శన నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కోత్తపేట, గంధంపల్లి సమీపంలో రోడ్డు తీవ్రంగా దెబ్బతినడంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో గురువారం రోడ్డు మరమ్మతు పనులను సంబంధిత అధికారులు ప్రారంభించారు. ప్రజల ప్రాణాలు పోతున్నాయి పట్టించుకోకుంటే ఎలా, పని పూర్తిచేసి చెప్పండంటూ, కొత్తపేటలో రోడ్డు వద్ద నుంచి అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించడంతోవెంటనే స్పందించి రోడ్డు మరామత్తు పనులు అధికారులు ప్రారంభించారు. చొరువ చూపిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

యువత సన్మార్గం వైపు పయనించాలి: ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీపాటిల్

నవతెలంగాణ-మహబూబాబాద్



చేదు అనుభవాలను విస్మరించి కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి జిల్లా ప్రజలు ఉత్సాహంగా ఉరకలు వేయాలని ఆనందోత్సాహంగా జీవించాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆకాంక్షించారు గురువారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన వార్షిక నివేదిక విడుదల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు మహబూబాబాద్ జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాలు ఎఫ్ఐఆర్‌ల నమోదు పెరిగిందని తెలిపారు. రాజకీయ సభలు సమావేశాలు ప్రధాని నరేంద్ర మోడీ సభల ముఖ్యమంత్రి, మంత్రుల సభలు రాజకీయ పార్టీలలో రభసలను నివారించడంలో పోలీసులు విజయవంతం అయ్యారన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 2022లో 35 29 కేసులు నమోదు కాకా ఈ ఏడాది 2023లో 41 36 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ప్రధానంగా జిల్లాలో భూ వివాదాలు, మహిళలపై అఘాయిత్యాలు కేసులు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నారెడ్డి డీఎస్పీలు తీర్థాల సత్యనారాయణ వెంకటేశ్వర్‌బాబు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 138 సంవత్సరాలు పూర్తి చేసుకుని 139 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ జెండా ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటపతి, తగిరి సత్తిరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు తగిర నిర్మలా రెడ్డి, కంథాల వీరన్న, పగడాల శ్రీనివాస్, నందగిరి భద్రయ్య, నాగరాజు, లింగ్యా, మధుకర్ రాజు, రామగిరి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దాసరి శ్రీధర్, కత్తి రాధాకష్ణ, కాకి శ్రీనివాస్, కుక్కల ఎల్లయ్య, అలెగ్జడర్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

కేసముద్రం పట్టణ పరిధిలోని గాంధీ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ 138 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, మాజీ జెడ్పీటీసీ బండారు వెంకన్న, బండారు దయాకర్,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, వసంతరావు, వొలం రమేష్, తరాల సుధాకర్, ఎండీ తాజుద్దీన్, ఎండీ అయ్యుబ ఖాన్, ఎంపీటీసి బలు నాయక్, ఎండి నవాజ్ అహ్మద్, బదవత్ సుమన్, అరిగే విజేందర్, బలు,బొడ విక్కి,సమ్మయ్య గౌడ్, దామరకొండ ప్రవీణ్, పోకల శ్రీను, రములు,పథ్వీ పటేల్, అల్లం నిరంజన్, పరకాల కుమార్, రాంచందర్,శ్రీహరీ,పిల్లి రమేష్, కమాల్, ఎండీ హలీం,జల్లంపల్లి శ్రీను,బాధ్య, శ్రీనివాస్ రెడ్డి, యాకూబ్, లక్ష్మణ్,నరసింహారెడ్డి,రామచంద్రు, విజేందర్ రెడ్డి, మాలు, ఎండీ నురోద్దీన్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, తోట అఖిల్, బానోత్ అరుణ్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు మరింత అభివద్ధిసాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించారు. భారత దేశ స్వాతంత్రం కోసం పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారని, గాంధీ నెహ్రూ నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి ఆంగ్లేలను తరము కొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ బైరు అశోక్ గౌడ్, మహిళ మండల అధ్యక్షురాలు ఒర్రె కవిత జిల్లా, మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు:

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీ సీట్లతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కషి చేయాలని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దాశరథి సెంటర్లో 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ జెండా ఎగరవేసి అనంతరం మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు బిక్కు నాయక్, వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి కష్ణారెడ్డి, అనిల్ ఆదాం తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

బడుగు,బలహీన వర్గాలకు ఎల్లవేళాల అండగా నిలిచి వారి సంక్షేమానికి కషి చేసేది కాంగ్రెస్ పార్టీ అని అ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి ,జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధనియాకుల రామారావు పార్టీ జెండాను ఆవిష్కరించి స్థానిక నెహ్రూ సెంటర్ లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపనపల్లి సుందర్, బి.హతిరం,బి. నాగేశ్వరరావు, ఎస్ కే పాషా,యం రాము గౌడ్,వెంకటేశ్వర్లు,బాబు,గంగా, హరి, కోలా కుమార్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు:

కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్న జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చంటి స్వామి,జిల్లా కార్యదర్శి కొమ్మాలు,జిల్లా నాయకులు అక్రేమ్ వీరస్వామి, మండల నాయకురాలు ఐలబోయిన సమ్మక్క, పానుగంటి వీరస్వామి,జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రసూల్,ఎలమందల శ్రీను,నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి హెచ్చు శివ,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు,ముత్యం లక్ష్మీ నారాయణ,రాసమల్ల రాములు, కుమార్, సురేందర్, మనోజ్,రాజు వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

కాంగ్రెస్ తోనే రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. గురువారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో సురేష్ పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, దుంపల శ్యామ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికష్ణ, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, బానోత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం


నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీ లోని సీతారాంపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామ చంద్రు, ఆధ్వర్యంలో పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులకు ఘన సన్మానం చేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్ర మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అలాగే బదిలీ అయిన ఉపాధ్యాయులను వారి యొక్క సేవలను కొనియాడారు. ఈ పాఠశాలలో పనిచేసిన సీతారాంపురం పాఠశాలప్రధానోపాధ్యాయురాలు డీఎస్ఎస్ మాధురి, ఇదే పాఠశాలలో పనిచేసిన తేళ్ల శ్రీనివాస్ పదోన్నతి పై ప్రధానోపాధ్యాయులుగా వెళ్లడం, అలాగే ఫిరోజ్ ఖాన్, నగేష్ భూక్యా, శౌరి, నిర్మల బదిలీపై వెళ్లడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ పాఠశాలకు వేరువేరు పాఠశాలల నుండి బదిలీపై వచ్చిన వారు ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రు ఇతర ఉపాధ్యాయులు సునీల్ కుమార్, అనురాధ, కేదారి లకు ఆత్మీయ ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లినఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో పనిచేసినప్పుడు పాఠశాల యొక్క గొప్పతనం తెలియలేదన్నారు. కానీ వారు వేరే పాఠశాలలకు వెళ్లిన తర్వాత ఈ పాఠశాల గొప్పతనం తెలిసిందని అన్నారు. ఇక్కడ పనిచేసినప్పుడు పాఠశాల తోటి ఉపాధ్యాయుల సహకారం విద్యార్థిని విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, ప్రతిభా పాటవాలు ఎంతో గొప్పగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం, ఎస్ఎంసి చైర్మన్ రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రేరణ సదస్సు.. పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపారాణి ఆధ్వర్యంలో నేషన్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వారి మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ తరుపున, పదోతరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు, ఇంటర్ జూనియర్ కాలేజీ అడ్మిషన్ ఎక్సమ్ సిఈవో పాలిటెక్నిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఫౌండేషన్ డైరెక్టర్ జాటోతు జయకష్ణ, ఐఐటీ రోపార్ పూర్వ విద్యార్థి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్ గుగులోత్ దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పి ఈ టి కొమ్ము రాజేందర్, ఏ.యాకయ్య సమ్మి రెడ్డి, యాదగిరి,కె. యాకయ్య, ప్రవీణ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

గత పాలకులు ప్రభుత్వ కళాశాల భూమిని కబ్జా చేయడం సిగ్గుచేటు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం పట్టణ కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి అయిన సర్వే నెంబర్ 243 లోని వెయ్యి నలభై నాలుగు గజాల భూమిని బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసినట్లు వచ్చిన వార్తలపై ఆ భూమిని పరిశీలించిన తదనంతరం పిడిఎస్యు విద్యార్థి సంఘ కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రావణ్ మాట్లాడుతూ కాపలా కోసం కంచెను ఏర్పాటు చేస్తే ఆ కంచె చేనును మేసినట్లు ప్రభుత్వ భూమిని కాపాడవలసిన ప్రభుత్వ అధికారులు అక్రమంగా, అడ్డదారిలో అప్పటి బీఆర్ఎస్ నాయకులకు తప్పుడు ధ్రువపత్రాలు సష్టించి దొడ్డి దారిలో రిజిస్ట్రేషన్ చేయడం చాలా సిగ్గుచేటని, ప్రభుత్వ భూమిలో పెద ప్రజలు గుడిసెలు వేసుకుంటే అనాదికారంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి గుడిసెలు వేసుకున్నారనే నెపంతో ప్రభుత్వ అధికారులు దగ్గరుండి బుల్డోజర్లతో గుడిసెలు తొలిగించేవారు, అప్పటి అధికార నాయకులకు మాత్రం అడ్డదారిలో ప్రభుత్వ భూములను అప్పగించడం చాలా దుర్మార్గకరమైన చర్య అని వారన్నారు. అలాగే లక్షలు విలువచేసే ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములను కబ్జా చేసిన నాయకులపైన, దానికి సహకరించిన ప్రభుత్వ అధికారులపైన సంబంధిత అధికారులు సర్వే చేసి హద్దులు నాటి, ఆభూమిలో ప్రభుత్వ కళాశాల భూమి అని బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేసారు. లేని పక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చెప్పడతామని వారన్నారు.

అయోధ్య అక్షితలకు ఘన స్వాగతం

నవతెలంగాణ-ఇనుగుర్తి



అయోధ్య శ్రీ రాములు వారి కలశం , అక్షతలు ఇనుగుర్తి మండల కేంద్రానికి చేరుకున్నాయి. మానుకోట అయోధ్య రామతీర్థ క్షేత్ర సభ్యులు జిల్లా లోని అన్ని మండలాలకు అందజేశారు. ఇందులో భాగంగా ఇనుగుర్తి మండల బాధ్యుడు తిరునగరి కృష్ణమాచార్యులకు అందజేయగ వాటిని పొలిమేర నుండి సన్నాయి వాయిద్యాలతో మహిళలు, అయ్యప్ప స్వాములు పురప్రముఖులు కలిసి అక్షతలను శిరస్సుపై ధరించి వాటిని ఇనుగుర్తి లో నరసింహస్వామి ఆలయం మరియు చిన్న నాగారంలో ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఉంచి ప్రత్యేక పూజ చేశారు. జనవరి 1 నుండి 15 వరకు మండలంలోని అన్ని గ్రామాలకు అక్షతలు గడప గడపకు చేరే విధంగా కార్యాచరణ ప్రణాళిక చేశారు.

సోమన్న ఆలయ సమీపంలో వెలువడిన పురాతన ఆనవాళ్లు

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర ఆలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ కోసం పిల్లర్ గుంతలు తొవ్వుతుండగా పురాతన ఆలయ ఆనవాళ్లు వెలువడ్డాయి. మండల కేంద్రంలో పద్మశాలీల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం రూ 10 లక్షలు మంజూరు చేయడంతో గురువారం పనులను ప్రారంభించారు. పనులను ప్రారంభించే క్రమంలో పిల్లర్ కోసం గుంతలు తీస్తుండగా పురాతన విగ్రహాలు వెలుగులోకి వచ్చాయని స్థానికులు తెలిపారు.

వలస పాలకులను గడగడలాడించిన చరిత్ర కాంగ్రెస్ ది: మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

దాదాపు 139 సంవత్సరాలకు పూర్వమే వలస పాలకులను గడగడలాడించి దేశం నుండి వెళ్లగొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆయన ఘనంగా ప్రారంభించి పార్టీ జెండాను ఎగరవేశారు.. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన యూత్ అధ్యక్షులు బంక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సిద్దారెడ్డి, ఉడుత రవి, మేడే శ్రీనివాస, సిద్ధిరాములు, కౌన్సిలర్లు వంగాళా కళ్యాణి, జక్కుల అనిత తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘనపూర్:



రానున్న లోక్ సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా ఉంటుందని ఆపార్టీ నాయకులు జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సందర్భంగా పార్టీ జెండాను పట్టణ అధ్యక్షులు నీల శ్రీధర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 138 ఏళ్ల చరిత్ర ఉన్నదని, ఎంతోమంది త్యాగాలతో కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం తెచ్చిందని, అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన 6గ్యారెంటీలను నెరవేర్చి ప్రజలకు మరింత చేరువవుతుందని అన్నారు. కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


కొడకండ్ల:

కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం:

మండలం లోని కుందారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిర్భావ దినోత్సవం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ , మండల పార్టీ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, నాయకులు నీలం మోహన్,నాగరాజు, భీమరాజు ,వెంకటేష్, మూర్తి, ఉపేందర్, అబ్బసాయులు , గ్రామ శాఖ కార్యకర్తలు యువకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాలకుర్తి:



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,కాంగ్రెస్ పార్టీ 139 వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు భార్గవ్, గడ్డం యాకసోమయ్య, లోనే శ్రీనివాస్, పోగు శ్రీనివాస్, గాదెపాక భాస్కర్ లావుడియా భాస్కర్ నాయక్ బానోతు రమేష్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సాయిబాబా గుడి నిర్మాణానికి విరాళం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఎస్సీ, బిసి కాలనీ లో నిర్మిస్తున్న శ్రీ సాయిబాబా మందిరం నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన కడకంచి రమేష్ తండ్రి యాదగిరి తన వంతు సహాయంగా 10116 / రూపాయలు విరాళం గురువారం కమిటీ సభ్యులకు ఇవ్వటం జరిగినది .ఈకార్యక్రమంలో అధ్యక్షుడు నాగరాజు ,పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ మేడ తిరుమల్లయ్య, సభ్యులు వెంకటేష్, చందు ,తదితరులు పాల్గొన్నారు.

